

2వ...

# పాతగుట్ట బ్రహ్మోత్సవాలకు శుభారంభం

**ఆధ్యాత్మిక వైభవంతో యాదగిరిగుట్టలో ఉత్సవ సందడి**


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 29, జనవరి 2026 | 16 పేజీలు











2 లో..

# నామినేషన్ల ప్రక్రియ.. ప్రారంభం

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా బుధవారం నామినేషన్ ల దాఖలు ప్రక్రియ ప్రారంభమైంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 17 మున్సిపాలిటీల పరిధిలో నల్లగొండ కార్పొరేషన్ పరిధిలో నామినేషన్లు దాఖలయ్యాయి. మొదటిరోజు నామినేషన్లు అంతంత మాత్రంగానే దాఖలయ్యాయి. నామినేషన్ల కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సూర్యాపేట జిల్లాలోని కోదాడ మున్సిపాలిటీలో 25 వ వార్డులో ఒక నామినేషన్ దాఖలు చేశారు. హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు.నేరేడుచర్ల మున్సిపాలిటీలలో ఐదో వార్డులోఒక్క నామినేషన్ ఒక నామినేషన్ దాఖలు చేశారు.

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో 15 వార్డులకు 9 నామినేషన్లు దాఖలయ్యాయి. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో 48 వార్డులకు గాను మొదటి రోజు 13 నామినేషన్లు దాఖలు చేశారు. ఈనెల 30 వరకు నామినేషన్లు దాఖలు చేసుకునే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికలను శాంతియుత వాతావరణం లో నిర్వహించేందుకు జోనల్ అధికారులు కీలక పాత్ర

- సూర్యాపేట జిల్లాలో 24 నామినేషన్లు దాఖలు
- నల్లగొండ జిల్లాలో 44 నామినేషన్లు దాఖలు నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్లు, ఎస్పీలు
- నామినేషన్ కేంద్రాల వద్ద ఆంక్షలు
- ఫిర్యాదుల స్వీకరణకు అందుబాటులో టోల్ ఫ్రీ నెంబర్లు
- పకడ్బందీగా ఎన్నికల నియమావళి అమలు



# ఏ క్షణాన ఏం జరుగుతుందో!

**పంజా విసురుతున్న పులి**

- వరుస దాడులతో వణికిపోతున్న ప్రజలు
- పది రోజులుగా యాదాద్రి జిల్లాలో సంచారం
- లేగ దూడలను హతమరుస్తున్న పులి
- అమ్రాబాద్ అడవుల్లోంచి యాదాద్రి జిల్లాలోకి అడుగులు
- ట్రాప్ కెమెరాల్లో పులి కదలికల గుర్తింపు
- అప్రమత్తమైన అధికార యంత్రాంగం
- పల్లెల్లో భయం ..భయం

2 లో..

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: పంజా విసురుతున్న పులి వరుస దాడులతో యాదాద్రి భువనగిరి జిల్లాలో భయాందోళన వాతావరణం నెలకొంది. గత పది రోజులుగా జిల్లాలో సంచరిస్తున్న పులి లేగ దూడలను




2 లో..

# మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు చర్యలు

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్**

నల్గొండ. ప్రభాత వార్త. ప్రతినిధి. జనవరి 28 మున్సిపల్ ఎన్నికలను సవ్యంగా ,శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం అయన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ మరియు మీడియా కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ,మిర్యాలగూడ, దేవరకొండ, నందికొండ, హాలియా, చిట్యాల, చండూరు మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశం మేరకు బుధవారం ఎన్నికల నోటిఫికేషన్ ను ఆయా మున్సిపల్ కేంద్రాల్లో జారీ చేయడం జరిగిందని

## నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

**(మొదటి పేజీ తరువాయి..)**

పోషించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జోనల్ అధికారులు, ఎఫ్ ఎస్ టి, ఎస్ టి, విఎస్టీ, వ్యయపరిశీలకులకు శిక్షణ నిర్వహించి మాట్లాడారు. జోన్ పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లపై జోనల్ అధికారులు నేరుగా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత జోనల్ అధికారులపై ఉందన్నారు. ఫిర్యాదులకు వెంటనే స్పందించాలన్నారు. వ్యయ పరిశీలకులు ఎన్నికల సమయంలో అభ్యర్థుల ఖర్చు పరిమితిని తప్పనిసరిగా పాటించేలా పర్యవేక్షిం చడం పరిశీలకుల ప్రధాన బాధ్యత అన్నారు. నగదు, మద్యం, బహుమతులు ఇతర ప్రలోభ వస్తువుల అక్రమ రవాణాను అడ్డుకోవాలన్నారు. వీటిని అడ్డుకునేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్స్ స్టాటిక్ సర్వే లైన్స్ టీమ్స్‌తో సమన్వయం చేసుకోవాలన్నారు. అనుమానాస్పద లావా దేవీలపై నిఘా ఉంచి అవసరమైతే తక్షణ ఎస్ ఎస్ టి బృందాలు పర్యవేక్షించాలన్నారు. సూర్యాపేట జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల పరిధిలో 141 వార్డులు ఉన్నాయి. ఈ మేరకు 372 పోలింగ్ కేంద్రాలను గుర్తించి సిద్ధం చేశారు. పోలింగ్ సామాగ్రిని సిద్ధం చేసి అందుబాటులో ఉంచారు. బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ నిర్వహిస్తున్న నేపద్యంలో అందుకు 817 బ్యాలెట్ బాక్సులు అవసరమని అధికారులు గుర్తించారు. అదనంగా మరో 372 బాక్సులను సమకూర్చుకున్నారు. ఎన్నికల సిబ్బందిని నియమిస్తున్నారు. సిబ్బందికి శిక్షణ ఇచ్చే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద వంద మీటర్ల దూరం ఆంక్షలు విధించారు. మున్సిపల్ ఎన్నికలకు జిల్లా పోలీస్ శాఖ పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తుంది. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు ఎస్పీ నరసింహ తెలిపారు. నామినేషన్ల కేంద్రాల వద్ద ఎన్నికల నియమ నిబంధనలను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వారిని ముందస్తుగా బైండవరు చేస్తున్నట్లు వారిపై నిఘా ఉంచినట్లు తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో లైసెన్స్ కలిగిన ఆయుధాలు స్వాధీనం చేసుకుంటున్నారు. పోలింగ్ సామాగ్రిని సంబంధిత అధికారుల పర్యవేక్షణలో గుర్తించిన వాహనాల్లో తరలించనున్నారు. చెక్ పోస్ట్ ల వద్ద కూడా నిరంతరము తనిఖీలు చేసి నిషేధిత వస్తువులు రవాణా జరగకుండా జిల్లా పోలీసు అధికారులు నిఘా ఉంచారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపాలిటీలో నాలుగు నామినేషన్లు, చిట్యాల మున్సిపాలిటీలో 9 నామినేషన్లు దాఖలు అయ్యాయి. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 11 నామినేషన్లు, దేవరకొండ లో 10 నామినేషన్లు, నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఆరు నామినేషన్లు, చండూరు మున్సిపాలిటీ పరిధిలో నాలుగు నామినేషన్లు దాకలయ్యాయి. హాలియా మున్సిపాలిటీలో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. నల్లగొండ జిల్లాలోని నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్, ఆరు మున్సిపాలిటీల పరిధిలో 44 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ కోరారు. ఎన్నికలలో భాగంగా అఖిలపక్ష నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలు, నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కు ఎన్నికలు జరుగుతున్నాయి. 70 మంది రిటర్నింగ్ అధికారులు, 68 మంది సహాయ రిటర్నింగ్ అధికారులను నియమించారు. ప్రతి ఆర్ ఓ కు రెండు నుంచి మూడు వార్డులు కేటాయించారు. నామినేషన్ కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేశారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ జరిగినట్లు పోలింగ్కు కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. అభ్యర్థులు నామినేషన్ వేసిన రోజు నుండి ఎన్నికల ఖర్చు లెక్కించనున్నారు. నామినేషన్ వేసేటప్పుడు అభ్యర్థితో పాటు మరో ఇద్దరిని మాత్రమే కేంద్రాల్లోకి అనుమతిస్తున్నారు. రెండు వాహనాలకు మాత్రమే అనుమతి ఇచ్చారు. మున్సిపాలిటీలలో నామినేషన్ వేసే జనరల్ అభ్యర్థులు డిపాజిట్ నిమిత్తం 2500 రూపాయలు చెల్లించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఎస్సీ ఎస్టీ లు 1550 రూపాయలు డిపాజిట్ కింద చెల్లించాలి. మున్సిపల్ కార్పొరేషన్ లో నామినేషన్ వేసే జనరల్ అభ్యర్థులు 5000 రూపాయలు, ఎస్సీ ఎస్టీ బీసీలు 2500 డిపాజిట్ కింద చెల్లించాలి. మున్సిపల్ కార్పొరేషన్ లో పోటీ చేసే అభ్యర్థి లక్ష 50 వేల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. మున్సిపాలిటీలలో పోటీ చేసే అభ్యర్థులు లక్ష రూపాయల వరకు ఖర్చు చేయాలి. ఎన్నికల నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. రాజకీయపక్షాల తరఫున పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకునే లోపు పార్టీలకు సంబంధించి ఏ, బి ఫారం లు సమర్పించాలి. జిల్లాలో ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోనున్నారు. కరపత్రాలు, పోస్టర్లు ముద్రించేముందు అనుమతితోపాటు ప్రింటర్ పబ్లిషర్ పేర్లు ప్రచురించాలని ఎన్నికల సంఘం సూచించింది. ఫిబ్రవరి 9 వరకు ప్రచారానికి తుది గడువు. పోలింగ్ కు 48 గంటలకు ముందే ప్రచారం నిలిపివేస్తారు. నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ, దేవరకొండ, నందికొండ, హాలియా, చిట్యాల, చండూరు మున్సిపాలి టీలతోపాటు నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కలుపుకొని 3,09,097 మంది ఓటర్లు ఉన్నారు. 162 వార్డులు ఉన్నాయి. 475 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులు ఉంటే జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. టోల్ ఫ్రీ నెంబర్ 1800 42 51 422 ఫిర్యాదును తెలియపరచవచ్చు. రాజకీయ పార్టీలు నామినేషన్లు మొదలుకొని కౌంటింగ్ వరకు నియమ నిబంధనలు పాటించాలని ప్రచారానికి ముందస్తు అనుమతులు తీసుకోవాలని ర్యాలీలలో పాల్గొనే వారి సంఖ్య రూట్ ను ముందే పోలీసులకు తెలియజేయాలని నల్లగొండజిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ పేర్కొన్నారు. సూర్యాపేట, నల్లగొండ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు. పరిస్థితులను సమీక్షి ంచి పలు సూచనలు చేశారు. నామినేషన్లు స్వీకరించే కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టారు.

## పాతగుట్ట బ్రహ్మోత్సవాలకు శుభారంభం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం పరిధిలోని పాతగుట్ట బ్రహ్మోత్సవాలు బుధవారం ఉదయం స్వస్తివాచనంతో శాస్త్రోక్తం గా, సాంప్రదాయబద్ధంగా ప్రారంభమ య్యాయి. ఆలయ ఆచార పరంపరకు అనుగుణంగా నిర్వహించిన ఈ ఉత్సవాలు భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి. ఉదయం వేళ స్వస్తివా చనం అనంతరం విశ్వక్సేనారాధన, పుణ్యాహ వాచనం, రక్షాబంధనం వంటి ముఖ్యమైన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ క్రమంలో దేవాలయ వాతావరణం వేద మంత్రోచ్చారణలతో మార్మోగింది. పాంచరాత్రాగమ శాస్త్రానుసారం ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటా చార్యులు, ఉప ప్రధాన అర్చకులు మాధవాచార్యులు, అర్చక బృందం, యజ్ఞాచా ర్యులు, పారాయణికులు సమిష్టిగా విధులను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ వినోద్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ బి. నరసింహమూర్తి, డీఈఓ దోర్బల భాస్కర శర్మ, ఏఈఓ నాగుల మహేష్‌తో పాటు ఇతర అధికారులు ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. సాయంత్రం అంకురా రోపణ కార్యక్రమంతో ఉత్సవాలకు మరింత శోభ చేకూరింది. అనంతరం మత్స్యగ్రహణం కార్యక్రమాన్ని భక్తుల సమక్షంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ప్రాధాన్యత, కార్యక్రమాల ఆధ్యాత్మిక విశిష్టతను ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు భక్తులకు వివరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పాతగుట్ట ఆలయ ప్రాంగణాన్ని పచ్చని తోరణాలు, విద్యుత్ దీపాలు, రంగురంగుల పూలమాలలతో సుందరంగా అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక పందిళ్లు, తాగునీటి సదుపాయాలు, క్యూలైన్ ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ సిబ్బంది, భద్రతా సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు. బ్రహ్మోత్సవాల సమయంలో వివిధ వాహన సేవలు, విశేష పూజలు, నిత్య కల్యాణాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని దేవస్థానం విజ్ఞప్తి చేసింది.

## మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 28:**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలకు మున్సిపల్ ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం ఆయన హాలియా మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లను, నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని, హెల్ప్ డెస్క్ ను, రిటర్నింగ్ అధికారి గదిని పరిశీలించారు. అంతే కాక ఎన్నికల పంపిణీ కేంద్రం, రిసెప్షన్ కేంద్రాలను, కౌంటింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసి, నామినేషన్ల స్వీకరణ, ఓట్ల లెక్కింపు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. నామినేషన్ల సందర్భంగా వీడియోగ్రఫీ చేయిం చాలని, నామినేషన్ల వివరాలు ఎప్పటికప్పుడు టీ పోల్‌లో అప్లోడ్ చేయాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హాలియా మున్సి పాలిటీలో 12 వార్డులలో రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికల నిర్వహించేందుకు చర్యలు తీసుకు న్నట్లు, ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. జిల్లావ్యాప్తంగా మూడు లక్షల 9 వేల 97 మంది ఓటర్లు ఉన్నారని, అన్ని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పూర్తి చేసామని, ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినందున ఎన్నికల ప్రవర్తనా నియమావళి వెంటనే అమలులోకి వచ్చిందని, ఎన్నికలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించేలా సహకరించాల్సిందిగా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరామని, నామినేషన్ల స్వీకరణ సందర్భంగా అన్ని మున్సిపాలిటీలలో నామినేషన్ల కేంద్రాల వద్ద హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశామని, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుం టున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ , మున్సి పల్ కమిషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ నవీన్ సిఐ సతీష్ రెడ్డి ఎస్సై సాయి ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## ఏ క్షణాన ఏమి జరుగుతుందో...!

**(మొదటి పేజీ తరువాయి..)**

హతమారుస్తూ గ్రామీణ ప్రజలను వణికిస్తోంది. అమ్రాబాద్ అడవుల నుంచి యాదాద్రి జిల్లాలోకి పులి అడుగులు వేసినట్లు ఫారెస్ట్ అధికారులు అనుమానిస్తున్నారు. పులి కదలికలు ట్రాప్ కెమెరాల్లో నమోదవడంతో అధి కార యంత్రాఒగం అప్రమత్తమైంది. ప్రత్యేక బృందాలతో గస్తీ పెంచుతూ పులి కదలికలపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు. అయితే పులి సం చారంతో పల్లెల్లో భయం భయంగా మారింది. సాయంత్రం తర్వాత గ్రామాలు నిశ్శబ్దంగా మారుతున్నాయి. గత పది రోజులు నుంచి యా దాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని తుర్కపల్లి, యాదగిరిగుట్ట ,భువనగిరి మండలాల పరిధిలోని దత్తాయపల్లి ,రాళ్ల జనగామ, బీఎన్. తిమ్మా పురం, ఇబ్రహీంపూర్ తదితర గ్రామాల్లో పులి సంచరిస్తుంది .ఇప్పటికే గడిచినపది రోజుల్లో ఆరు లేగ దూడలను పులి హత మార్చింది.

**అమ్రాబాద్ అడవుల నుంచే యాదాద్రికి?...**

ఫారెస్ట్ శాఖ ప్రాథమిక అంచనాల ప్రకారం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అడవుల పరిధి నుంచి ఆహార అన్వేషణలో భాగంగా పులి యాదాద్రి జిల్లాలోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. అడవుల్లో ఆహార జంతువుల కొరత, మానవ చలనం పెరగడం వంటి కారణాలతో పులి గ్రామాల వైపు మళ్లినట్లు నిపుణులు చెబుతున్నారు.వరుసగా లేగ దూడలపై దాడులు....గత కొన్ని రోజులుగా పలు గ్రామాల్లో లేగ దూడలు మృత్యువాత పడటం కలకలం రేపింది. పశువుల శరీరంపై కనిపించిన లోతైన దంత గాయాలు, పంజా ముద్రలు ఇవన్నీ పులి దాడికి స్పష్టమైన ఆధారాలుగా ఫారెస్ట్ అధికారులు నిర్ధారించారు. దీంతో పశుపోషకులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూస్తున్నారు.

**ట్రాప్ కెమెరాల్లో స్పష్టమైన కదలికలు...**

పులి సంచారాన్ని గుర్తించిన ఫారెస్ట్ అధికారులు అడవీ మార్గాలు, చెరువుల పరిసరాలు, పంట పొలాల వద్ద ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటిలో పులి రాత్రి వేళల్లో గ్రామాల సమీపంలో తిరుగుతున్న దృశ్యాలు నమోదయ్యాయి. పులి బరువు సుమారు 300కిలోల మధ్య ఉండవచ్చునిఅధికారులు అంచనా వేస్తున్నారు.

**అప్రమత్తమైన అధికార యంత్రాంగం...**

పరిస్థితి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని జిల్లా యంత్రాంగం అప్రమ త్తమైంది. ప్రత్యేక ఎనిమల్ ట్రాకర్స్, వెటర్నరీ వైద్యులు, ఫారెస్ట్ అధికా రులు కలిసిన బృందాలు గస్తీ పెంచాయి. అవసరమైతే పులికి మత్తు ఇచ్చి పట్టుకునేందుకు అవసరమైన పరికరాలను సిద్ధంగా ఉంచినట్లు సమాచారం.

**పల్లెల్లో భయం.. నిశ్శబ్దంగా మారిన రాత్రులు...**

పులి సంచారంతో గ్రామాల్లో రాత్రివేళ నిశ్శబ్దం అలముకుంది. సాయంత్రం అయ్యాక బయట తిరగడం మానేస్తున్నారు. పశువులను గోశాలల్లో కట్టేసి, పిల్లలను బయటకు పంపకుండా కుటుంబాలు జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. రైతులు పొలాలకు వెళ్లడానికే భయపడే పరిస్థితి నెలకొంది.

**పరిహారం, శాశ్వత పరిష్కారం కోరుతున్న ప్రజలు...**

పులి దాడుల్లో పశువులను కోల్పోయిన రైతులకు తక్షణ పరిహారం ఇవ్వాలని, పులిని సురక్షితంగా పట్టుకుని అడవుల్లోకి తరలించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతోందని ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు చర్యలు

**(మొదటి పేజీ తరువాయి..)**

తెలిపారు. ఈ నెల 28 నుండి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైందని, 30 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఈనెల 31న నామినేషన్ల పరిశీలన , ఫిబ్రవరి 11న పోలింగ్, 13న ఓట్ల లెక్కింపు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు సవ్యంగా నిర్వహించేందుకుగాను వివిధ నోడల్ టీములను ఏర్పాటు చేయడం జరిగిందని, మున్సిపాలిటీల పరిధిలో ఉన్న మూడు లక్షల 9 వేల97 మంది ఓటర్లు ఓటు వేసేందుకు గాను 162 వార్డులలో 475 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, తగినంత మంది ఆట ఓ, ఏ ఆర్ ఓ లు, సిబ్బందిని నియమించామని, ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమాలని కఠినంగా అమలు చేస్తున్నామని, ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి బృందాలన్ని నిన్నటి నుండి చురుకుగా పని చేస్తున్నాయని తెలిపారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని, ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 18004251422 కు తెలియ చేయాలని, అలాగే సోషల్ మీడియా లో వచ్చేఅసత్య వార్తలు, ఫిర్యాదులను వాట్సాప్ నంబర్ 6305951279 కు తెలియజేయాలన్నారు. జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకుగాను తగినంత బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, నగదు, మద్యం వంటివి పంపిణీ కాకుండా నిఘా ఉంచుతామని, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, ఇతర బృందాలను అప్రమత్తం చేశామని తెలిపారు. అంతకుముందు మీడియా కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని మీడియా కేంద్రం ద్వారా మీడియా ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందించడం జరుగుతుందని తెలిపారు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, డి పి ఆర్ ఓ యు. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# కట్టంగూర్‌లో వైభవంగా బ్రహ్మోత్సవాలు

### లక్ష్మీనారాయణ హోమం, మంగళ స్నానాలు, కుంకుమార్చనలు





**కట్టంగూర్, జనవరి 28, ప్రభాతవార్త** కట్టంగూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంలో కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గత నాలుగు రోజులుగా ప్రత్యేక పూజా కార్య క్రమాలు, హోమాలు వైభవపేతంగా జరుగుతున్నాయి. ఈనెల 25న పుణ్యాహ వాచనం, గణపతి పూజతో ప్రారంభమైన బ్రహ్మోత్సవ కార్యక్రమం ఐదు రోజులపాటు కొనసాగి 29న స్వామి వారి కళ్యాణ మహోత్సవంతో ముగియనున్నాయి. బ్రహ్మోత్సవ పూజా కార్యక్రమాల్లో భాగంగా నాలుగో రోజైన బుధవారం స్వామివారి కి పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి శ్రీ రామడుగు శ్రీనివాస శర్మ, వేద పండితులు కౌలక్ రోహిత్ శర్మ, రామడుగు అశ్విన్ కార్తీక్ శర్మ ల ఆధ్వర్యంలో వేదమంత్రోత్సవాలు మధ్య భక్తుల జయ జయ ద్వానాల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి మొదలుకొని మధ్యాహ్నం మూడు గంటల వరకు నిర్విరామంగా పూజా కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి హోమం, నవగ్రహ హోమం, పంచాయతన హోమాలను జరిపించారు. అనంతరం ఉత్సవమూర్తులను పుర వీదుల్లో ఊరేగించిన అనంతరం ఆలయం ముందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకాల అనంతరం కళ్యాణోత్సవానికి సిద్ధమైన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి మహాలక్ష్మి అమ్మవార్లకు భక్తుల జయ జయ ద్వానాల మధ్య మంగళ స్నానాలను జరిపించారు. భక్తులు స్వామివారిని అమ్మవారి ని స్మరించుకుంటూ కళ్యాణ మూర్తులకు మంగళ స్నానాలు చేయించి పులకించిపోయారు. అనంతరం మహిళాలతో సామూహిక కుంకుమార్చన పూజ నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో కుంకుమార్చనలో పాల్గొని మహాలక్ష్మి రూపమైన జగన్మాతను స్మరించుకున్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ పూజారి రాముడుగు శ్రీనివాస శర్మ శశిరేఖ దంపతులతో పాటు ఆలయ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ ఉష, కార్యదర్శి రెడ్డిపల్లి సైదులు సైదమ్మ, ఇల్లందుల రామ్మూర్తి సంధ్యమ్మ, కొత్త రామ్మూర్తి శోభారాణి, కడవేరు మల్లికార్జున్ కృష్ణవేణి, కొంపెల్లి లక్ష్మయ్య మంగమ్మ, 4వ వార్డ్ సభ్యులు ఏకుల సైదులు సుజాత, మీలా వేణు పావని దంపతులు, కోమటి భాస్కర్, కాపుగంటి గోపి, కాపుగంటి నరేష్, కొల్లూరు శివ, మహిళా భక్తులు గుడిపాటి పద్మ, మిట్టపల్లి స్వాతి, దోరేపల్లి పద్మ, మూడుదుడ్ల అండాలు, రాపోలు లక్ష్మి, గుండు రూప, స్వప్న, చంద్రమ్మ, బత్తిని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ఎమ్మెల్యేకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక



**నార్కట్ పల్లి ప్రభాతవార్త జనవరి 28** నార్కెట్పల్లి మండలంలోని గోపులాయిపల్లి గ్రామంలో వీరాజిల్లుతున్నటువంటి ప్రసిద్ధ హరిహర క్షేత్రం శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలు జనవరి 29 నుండి ప్రారంభం కానున్నాయి. మంగళవారం శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను ఆలయ కార్య నిర్వహణ అధికారి చిట్టెడి వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మచ్చ జయసుధ ముత్యాలు, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కు అందజేసి శాలువాలతో సన్మానించి ఉత్సవాలకు విచ్చేయాలని కోరారు. ఫిబ్రవరి ఒకటో తేదీన శ్రీ స్వామివారి తిరు కళ్యాణం ఘనంగా నిర్వహించనున్న సందర్భంగా పవిత్ర కల్యాణ మహోత్సవానికి భక్తుల అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధారా యాదయ్య, మచ్చ లింగస్వామి, దారా స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామివారి మాస కల్యాణోత్సవం

**నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి 28**



నార్కట్పల్లి మండలం మాండ్ర, కక్కిరేణి శివారులో గల అనంత స్వర్ణగిరి శ్రీ పట్టాభి రామచంద్రస్వామి దేవాలయంలో స్వామివారి మాస కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు ఉండ్రా లింగారెడ్డి భాగ్యమ్మ దంపతుల ఆధ్వర్యంలో, అర్చకులు ఉత్తర పల్లి నరసింహచార్యులు, అర్చక బృందం అర్చకత్వంలో వేదమంత్రోచరణల మధ్య స్వామి వారి కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి కాకుండా ఇతర ప్రాంతాల నుండి కూడా అధిక సంఖ్యలో భక్తులు కల్యాణోత్సవాన్ని తిలకించడానికి హాజరయ్యారు. ఈ ఆలయంలో కల్యాణోత్సవాన్ని తిలకించిన వారికి, ఉత్సవాల్లో పాల్గొన్న వారికి త్వరగా కళ్యాణం జరుగుతుందని భక్తుల నమ్మిక. ప్రతినెల నిర్వహించే మాస కల్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటూ తమ ముక్కులను చెల్లించుకుంటున్నారు. కల్యాణోత్సవం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.

## మున్సిపాలిటీ నామినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి...

### నామినేషన్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ, పరిశీలన

### జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్



**దేవరకొండ ( పెద్ద అడిశర్లపల్లి) 28 జనవరి ప్రభాతవార్త:** దేవరకొండ మున్సిపాలిటీ నామినేషన్ల స్వీకరణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు, కౌంటింగ్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్, హెల్ప్ డెస్క్ ఏర్పాట్లపై ఆర్డీవోను అడిగి తెలుసుకున్నారు, మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను సజావుగా చేపట్టాలని అధికారులకు ఆయన సలహాలు సూచనలు సూచించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి పొరపాట్లు చేయకుండా పకడిబందీగా నామినేషన్ల ప్రక్రియను స్వీకరించాలని సిబ్బందికి సూచించారు, ఆయన వెంట ఆర్డీవో రమణారెడ్డి, ఆర్వోలు బత్తుల సాయిలు, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం 6.2 లక్షలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 28** ప్రసిద్ధ శైవ క్షేత్రం చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నవి. ఉత్సవాలలో భాగంగా లక్షలాదిమంది ప్రజలు రాష్ట్ర నలుమూలల నుండి స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు బారులు తీరారు. శ్రీ పార్వతీజడలరామలింగేశ్వర స్వామి దేవస్థానము, చెర్వుగట్టు నందు బుధవారము రోజున శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవములలో భాగంగా కళ్యాణకట్నాల హుండీలను, అగ్నిగుండాల హుండీలను లెక్కించడము జరిగినది. కళ్యాణ కట్నాల హుండీ ఆదాయము రూ. 5,56,747/ లు, అగ్నిగుండాల హుండీల ఆదాయము రూ.65,949/ లు రెండు హుండీల ఆదాయము కలిపి మొత్తం రూ 6,22,696/ లు వచ్చియున్నవి. హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన కార్య నిర్వహణాధికారి ఎస్. మోహన్ బాబు, సహాయ భాస్కర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్లగొండ, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌కు II అభ్యర్థుల నామినేషన్ల దాఖలు

**నల్గొండ టౌన్ జనవరి 28, ప్రభాతవార్త:**

నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు బుధవారం తొలి రోజు మొత్తం 11 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. నల్గొండ కార్పొరేషన్ డివిజన్ నుంచి 9 మంది అభ్యర్థులు పోటీకి దిగగా, 18 వార్డు డివిజన్ నుంచి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. వార్డు వారీగా అభ్యర్థులు - పార్టీ వివరాలువార్డు-8: పిల్లి సత్యవతి - బీజేపీ...వార్డు-10: పిల్లి కృష్ణం రాజు - బీజేపీ...వార్డు-18: అలకుంట్ల ఝాన్సీ రాణి - కాంగ్రెస్...వార్డ్ -18: గడిగా హిమబిందు - కాంగ్రెస్...వార్డ్18: చిగుర్ల లలిత - స్వతంత్ర అభ్యర్థి...వార్డు-30: మారగోని నవీన్ కుమార్ - కాంగ్రెస్...వార్డు-35: నాగమణి మిర్యాల - బీజేపీ...వార్డు-38: బోయినపల్లి వేదశ్రీ - కాంగ్రెస్...వార్డు-40: బొడ్డుపల్లి లక్ష్మి - కాంగ్రెస్...వార్డు-41: కేసాని వేణుగోపాల్ రెడ్డి - కాంగ్రెస్...వార్డు-47: పబ్బు మోనిక - బీజేపీ...పార్టీల వారీగా నామినేషన్ల సంఖ్య..భారతీయ జనతా పార్టీ (బీజేపీ) - 4కాంగ్రెస్ పార్టీ - 6స్వతంత్ర అభ్యర్థులు - 1మొత్తం అభ్యర్థులు - 11 మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుండగా, రాబోయే రోజుల్లో పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారనుందని రాజకీయ వర్గాలు అంచనా...!

## అయ్యప్పను దర్శించుకున్న సర్పంచ్

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 28**

నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానాన్ని చెరువుగట్టు గ్రామ సర్పంచ్ నేతగాని కృష్ణయ్య బుధవారం సందర్శించి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి దయతో అందరూ చల్లగా ఉండాలని సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. సర్పంచిగా విజయం సాధించిన తర్వాత తొలిసారి ఆలయానికి విచ్చేసిన సందర్భంగా ఆలయ చైర్మన్ బెల్లీ వెంకన్న గురుస్వామి సర్పంచ్ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గురుస్వామి గడుసు శశిధర్ రెడ్డి, వార్డు సభ్యులు కూకుట్ల శ్రీకాంత్, రాపర్తి మోహన్, మధు, మిట్ట వెంకట్రెడ్డి, గౌరిదేవి రాజు, గాదరి వెంకట్, కట్ట సాయి, కట్ట శివాజీ తదితరులు ఉన్నారు.



## ముఖ్య మంత్రి సహాయనిది చెక్కు పంపిణి



**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 28** మండలంలోని కొండపాక గూడెం గ్రామానికి చెందిన గుండ్లపల్లి సుజాతకు ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును బుధవారం కొండపాక గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీడిమెట్ల చలపతి రెడ్డి ,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మామిడి సుధాకర్ రెడ్డి, నాయకులు తిరుగుడు నాగేష్. జిల్లా యూత్ కార్యదర్శి తిరుగుడు రవి, మాజీ ఉపసర్పంచ్ సామ అంజిరెడ్డి, వార్డు సభ్యులు దాసరి శివరాజు, మారం కొండల్ రెడ్డి, మొహమ్మద్ రహీమ్, మేక రమేష్ రెడ్డి, కొప్పుల శంకర్ రెడ్డి, దాసరి శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్టులతోనే విద్యార్థుల్లో నైపుణ్యాలు

**పెద్దవూర జనవరి 28 ప్రభాతవార్త**

టాలెంట్ టెస్టులతోనే విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయవచ్చు అని ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం తరపున పెద్దవూర మండల కేంద్రంలోని మండల మానవ వనరుల కేంద్రంలో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రంను పెద్దవూర ఎంపీడీవో ఉమాదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు టాలెంట్ టెస్ట్ ను సద్వినియోగపరుచుకుని రాబోయే 10వ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని ఆమె కోరారు. ఇలాంటి టాలెంట్ టెస్ట్ లు విద్యార్థులకు చాలా ఉపయోగమన్నారు. టాలెంట్ టెస్ట్ ఫలితాలలో ప్రథమ స్థానం జెడ్ పి హెచ్ ఎస్ పులిచర్ల విద్యార్థి బొమ్ము,చరణ్ , ద్వితీయ స్థానం జెడ్పిహెచ్ఎస్ పెద్దగూడెం విద్యార్థి గుండెబోయిన శివ సాధించారు. వీరు 30వ తేదీన జరిగే జిల్లా స్థాయి టాలెంట్ టెస్టుకు మండలం నుండి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల ఫిజికల్ సైన్స్ ఫోరం సభ్యులు రేపాల అశోక్, ధనావత్ సైదా నాయక్, సన్నపురెడ్డి నర్సిరెడ్డి, కొత్తపల్లి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్ వార్త

## ఖిఖిపది "వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయండి

**త్రిపురారం,జనవరి 28. ప్రభాతవార్త:.**

అత్యుత్తమ ఫలితాల్లో మండలాన్ని ప్రథమ స్థానంలో నిలిచే విధంగా పదవ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని మండల విద్యాధికారి రమావతు రవి నాయక్ అన్నారు. బుధవారం ఆయన స్థానికంగా పదవ తరగతి విద్యార్థులకు టైం టేబుల్ ప్రాక్టీస్ టెస్ట్ షెడ్యూల్ ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించే పదవ తరగతి వార్షిక పరీక్షల సన్నహకంలో భాగంగా మండలంలోని అన్ని యాజమాన్యాల పరిధిలో పనిచేసే ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రాక్టీస్ కొరకు ఈనెల 29 నుండి ప్రాక్టీస్ టెస్ట్ టైం టేబుల్ కు కు సంబంధించి ప్రశ్నపత్రాలను అన్ని పాఠశాలలకు అందజేసినట్లు తెలిపారు. మంగళవారం రాత్రి మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో 10వ తరగతి విద్యార్థుల గృహాలను రాత్రి సమయంలో ఆకస్మికంగా సందర్శించగా వారు పాఠ్యపుస్తకాలను



అభ్యసించకుండా బహిరంగ మైదానంలో ఆటలాడుతూ, సెల్ ఫోన్లు టీవీలు చూస్తూ ఉన్నారని, ఈ విషయమే తల్లిదండ్రులను అప్రమత్తం చేసినట్లు ఆయన తెలిపారు. వార్షిక పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రాతః కాలం, రాత్రి పదిన్నర గంటల వరకు పదవ తరగతి మెటీరియల్స్ తో సన్నద్ధమై మంచి జీపీఏ, మార్కులు సాధించాలన్నారు. అందుకు ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా వారితో చదివిస్తున్నారని, అందుకు తల్లిదండ్రులు వారిపై ప్రత్యేక శ్రద్ధ ఊహించి మంచి ఫలితాలు సాధించేలా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు.

## ఆదర్శ పాఠశాలల ప్రవేశాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**త్రిపురారం, జనవరి 28. ప్రభాతవార్త:.**



తెలంగాణ ఆదర్శ పాఠశాలల్లో 2026 2027 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో 100 సీట్లకు ప్రవేశం పొందగోరే విద్యార్థిని, విద్యార్థులు ఫిబ్రవరి 28 వరకు ఆదర్శ పాఠశాలల సొసైటీ వెబ్ సైట్ లో అంతర్జాలంలో దరఖాస్తు చేసుకోవాలని కంపా సాగర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ మల్లి కంటి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఆరవ తరగతిలో 100 సీట్ల భర్తీతోపాటు ఏడు నుండి పదవ తరగతి వరకు ఉన్న ఖాళీ సీట్లను భర్తీ చేసేందుకు కూడా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నందున నిర్ణీత సమయంలో అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. అంతర్జాలంలో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హార్డ్ కాపీతో పాటు అవసరమైన ధృవపత్రాలను జత చేసి తమ పాఠశాలలో అందజేయాలన్నారు. ఏప్రిల్ 19 నిర్వహించి ప్రవేశ పరీక్షలకు ఏప్రిల్ 9 నుండి హాల్ టికెట్లను డౌన్ లో డ్ చేసుకోవాలన్నారు. ప్రత్యేక వసతులు, సౌకర్యాలు ఉన్న ఆదర్శ పాఠశాలలో ప్రవేశం పొందకోరే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మండల స్థాయి సీఎం కప్ క్రీడలు

**హాలియా (తిరుమలగిరి సాగర్) జనవరి 28, ( ప్రభాతవార్త ) :**

మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 30 మరియు 31వ తేదీలో జరగబోయే క్రీడల్లో మండల పరిధిలోని అని గ్రామాలనుండి కబడ్డీ,వాలీబాల్, కోకో, ఫుట్ బాల్, యోగ,అథ్లెటిక్స్ పోటీల్లో తిరుమలగిరి కొంపల్లి నెలికల్ క్లస్టర్ లోని క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలి అని మండల ఎంపిడిఓ బిక్షంరాజు ఈ ప్రకటన ద్వారా తెలియపరిచారు ఈ క్రీడల్లో పూర్తి వివరాలకు మండల విద్యా అధికారి కొనమంచిలి శ్రీనివాస్ సబ్ ఇన్స్పెక్టర్ వీరశేఖర్ స్తానిక సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు పీడీ సత్యనారాయణ రిటైర్డ్ పి ఈ టి జ్వాల నరసింహారావు లని సంప్రదించాలి అన్నారు

## నేటి నుండి మండల స్థాయి సీఎం కప్ క్రీడలు

**త్రిపురారం,జనవరి 28. ప్రభాతవార్త:.**

గ్రామీణ ప్రాంతాల్లో 18 ఏళ్ల యువతను పలు క్రీడల్లో ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలు ఈనెల 29న స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కున్ రెడ్డి విజయ కుమారి తెలిపారు. బుధవారం ఆమె ఎంఈఓ రామావత్ రవి నాయక్ తో కలిసి మాట్లాడుతూ ఈనెల 21 నుండి 23 వరకు నిర్వహించిన గ్రామస్థాయి సీఎం కప్ క్రీడలలో ప్రతిభ కనబరిచిన వారిని మండల స్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. వారు ఈనెల 29న ఉదయం 9 గంటలకు స్థానికంగా నిర్వహించే కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడల్లో పాల్గొనాలన్నారు. మండల స్థాయిలో ప్రతిభ ఘనపరచిన క్రీడాకారులను నియోజకవర్గ స్థాయికి ఎంపిక చేయండి నందున అంతర్జాలంలో నమోదు చేసుకోవాలన్నారు. క్రీడలకు సంబంధించినఅదనపు సమాచారం ఫిజికల్ డైరెక్టర్ మజ్జిగపు కరుణాకర్ రెడ్డి కొరకు9542417417 ను సంప్రదించాలన్నారు.

## ఫోటోగ్రాపర్స్ పెంచిన ధరలు పాటించాలి

**హాలియా (తిరుమలగిరి సాగర్) జనవరి 28,( ప్రభాతవార్త )**

మండల కేంద్రంలోని ఉమ్మడి అనుముల మండల ఫోటో !! వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ముడి సరుకుల ధరలు పెరిగినందుకు నిరసనగా మండలం లోని అన్ని ఫోటో స్టూడియో లు మరియు అనుబంధ వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్ ను పాటించాయి ...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచేసిన జిల్లా అధ్యక్షులు పసుపులేటి కృష్ణ మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా పాస్ ఫోటో రేట్లను పెంచడం లేదు కానీ ఇప్పుడు ఫోటో గూడ్స్ రెట్లు మరియు షాప్ కిరాయిలు పెరిగినందున రేట్లను పెంచడం జరిగింది అని అన్నారు ...ఈ కార్యక్రమంలో మండల ఫోటోగ్రాపర్స్ అధ్యక్షులు గుండెబోయిన నాగరాజు మాట్లాడుతూ ఈ బంద్



లో అన్ని రకాల ఫోటో వ్యాపారస్థులు పాల్గొని బంద్ ను విజయవంతం చేయగలరు అని అన్నారు అదేవిధంగ పెరిగిన ధరలు నేటి నుండే అమలులోకి వస్తాయని పేర్కొన్నారు...ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి రామాంజి, కోశాధికారి గురు ప్రశాంత్ మరియు తిరుమలగిరి సాగర్,అనుముల మండలాల ఫోటోగ్రాఫర్ లు పాల్గొన్నారు...

# మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 28:**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలకు మున్సిపల్ ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం ఆయన హాలియా మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లను, నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని, హెల్ప్ డెస్క్ ను, రిటర్నింగ్ అధికారి గదిని పరిశీలించారు. అంతే కాక ఎన్నికల పంపిణీ కేంద్రం, రిసెప్షన్ కేంద్రాలను, కౌంటింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసి, నామినేషన్ల స్వీకరణ, ఓట్ల లెక్కింపు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. నామినేషన్ల సందర్భంగా వీడియోగ్రఫీ చేయించాలని, నామినేషన్ల వివరాలు ఎప్పటికప్పుడు టీ పోల్ లో అప్లోడ్ చేయాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీలో 12 వార్డులలో రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికల నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు,ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. జిల్లావ్యాప్తంగా మూడు లక్షల 9 వేల 97 మంది ఓటర్లు ఉన్నారని, అన్ని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పూర్తి చేసామని, ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినందున ఎన్నికల ప్రవర్తనా నియమావళి వెంటనే అమలులోకి వచ్చిందని, ఎన్నికలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించేలా సహకరించాల్సిందిగా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరామని, నామినేషన్ల స్వీకరణ సందర్భంగా అన్ని మున్సిపాలిటీలలో నామినేషన్ల కేంద్రాల వద్ద హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశామని, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ నవీన్ సిఐ సతీష్ రెడ్డి ఎస్సై సాయి ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



## ఉత్తమ అధికారులకు సన్మానం.

**త్రిపురారం, జనవరి 28. ప్రభాతవార్త:.**



మండలంలోని వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులను బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలెం పాటి ఉత్తమ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా గుండెబోయిన సైదులు యాదవ్, జిల్లా కలెక్టర్ నుండి ఉత్తమ మండల పశువైద్యాధికారిగా చండూరి నాగేంద్ర లకు ప్రశంస పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారన్నారు. సన్మానించిన వారిలో జిల్లా కాంగ్రెస్ సంయుక్తకార్యదర్శి ఆలంపల్లి జానయ్య, నాయకులు అనంతరెడ్డి, రామచంద్రయ్య,నర్సిరెడ్డి, వెంకటరెడ్డి, పిబి రవి, శేఖర్ తదితరులున్నారు.

# ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలి

## సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ




**మర్రిగూడ జనవరి 28 ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. బుధవారం మునుగోడు నియోజకవర్గ స్థాయి సీఐటీయూ జనరల్ బాడీ సమావేశం స్థానిక మర్రిగూడ సీఐటీయూ కార్యాలయంలో వరికుప్పల ముత్యాలు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక, రైతాంగ వ్యతిరేక నిర్ణయాలను వేగంగా అమలు చేస్తోందని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక వర్గం, రైతాంగం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతోందని తెలిపారు. కార్మిక వర్గం శతాబ్దాల పోరాట ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చడం ద్వారా కార్మిక హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతూ ప్రజలపై భారాన్ని మోపుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను వెనక్కి నెట్టడమే ఈ పోరాట లక్ష్యమని అన్నారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 12న 10 కేంద్ర కార్మిక సంఘాలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఫెడరేషన్లు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు కలిసి దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. ఈ సమ్మె మోడీ ప్రభుత్వానికి గట్టి హెచ్చరికగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమ్మెను జయప్రదం చేయడానికి అన్ని యూనియన్ల జనరల్ బాడీ సమావేశాలు, సమ్మె నోటీసులు, బైక్ ర్యాలీలు, సభలు, సమావేశాలు విస్తృతంగా నిర్వహించి కార్మిక వర్గంలోకి వెళ్లాలని సూచించారు. 140 కోట్ల మంది ప్రజల ప్రయోజనాల కోసం జరుగుతున్న ఈ దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, చండూరు మండల కన్వీనర్ జేరిపోతుల ధనంజయ గౌడ్, నాంపల్లి మండల కన్వీనర్ ఎద్దుల సునిత, అందుగుల యాదమ్మ, మెండు విజయ, బూరుగు ధనమ్మ, గంట వరలక్ష్మి, కొంక లక్ష్మి, దీపంగి నాగరాజు, ఇరిగి యాదయ్య, సాయం కృష్ణయ్య, ఊరిపక్క నరసింహ, సిరిశాల లక్ష్మయ్య, ఒట్టికోటి వెంకటేష్, కొమ్ము కొండల్ తదితరులు పాల్గొన్నారు.




# అంగన్వాడిలో అక్షరాభ్యాసం కార్యక్రమం

మర్రిగూడ జనవరి 28 ప్రభాతవార్త



శివన్నగూడ గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి పాఠశాలలో అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శివన్నగూడ గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ వైష్ణవి మేడం, అంగన్వాడి టీచర్లు రాపోలు విజయశ్రీ, చిట్యాల సువర్ణ, పెరుమల అనసూయ, సునీత తదితరులు కలిసి గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరిని శాలువాతో సన్మానించారు. అంగన్వాడి పాఠశాలల అభివృద్ధికి తమ సహకారం అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు. సర్పంచ్ రాపోలు యాదగిరి మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తుకు అంగన్వాడి విద్య ఎంతో కీలకమని, పాఠశాలల అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు మెంబర్లు, అంగన్వాడి టీచర్లు, స్కూల్ పిల్లలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఫౌండేషనల్ లిటరసీ స్టడీపై ఉపాధ్యాయులకు వృత్తి నైపుణ్య శిక్ష

మర్రిగూడ జనవరి 28 ప్రభాతవార్త





మర్రిగూడ మండలంలోని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు బుధవారం యరగండ్లపల్లి ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశంలో భాగంగా .‘‘ఫౌండేషనల్ లిటరసీ స్టడీ (నీలిళీ)”..పై వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్‌గా ఉదావత్ లచ్చిరాం, బాల్తి రజినీకాంత్, స్వప్న పాల్గొని ఉపాధ్యా యులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విచ్చేసిన మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు మాలతి, శారదలు మాట్లాడుతూప్రాథమిక స్థాయి విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, గణితాలలో బలమైన ఫౌండేషన్ ఏర్పడేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే ఈ నెల 30, 31 తేదీల్లో మూడో తరగతి విద్యార్థులకు నీలిళీ మాక్ టెస్ట్-2 నిర్వహించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఐ. నాగయ్య, రాజేశ్వరి, అల్వాల్ రెడ్డి, శ్రీనివాసరావు, స్వరాజ్యం, లక్ష్మి తదితరులతో పాటు ఉపాధ్యాయులు, సీఆర్పీలు బిచ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికై నిరంతరం పాటుపడుతున్న రాంరెడ్డిపల్లి సర్పంచ్ లపంగి నరసింహ



**మర్రిగూడ జనవరి 28 ప్రభాతవార్త** రాంరెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి కోసం ముందువరుసలో నిలబడి పనిచేస్తున్న గ్రామ సర్పంచ్ లపంగి నరసింహ మరోసారి తన బాధ్యతను చాటుకున్నారు. గ్రామ మెయిన్ రోడ్డుపై ఉన్న పైప్‌లైన్ సమస్యను పరిష్కరించేందుకు జేసీబీ సహాయంతో మరమ్మతు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ లప్పంగి నరసింహ స్వయంగా అక్కడికి చేరుకుని పనులను పర్యవేక్షించారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. శుభ్రమైన వాతావరణం, మెరుగైన మౌలిక సదుపాయాలే లక్ష్యంగా గ్రామ అభివృద్ధికి తాను ఎప్పుడూ అంకితమై ఉంటానని ఆయన తెలిపారు.

# గీతా విద్యాలయంలో సుపరిపాలన దినోత్సవం

**చండూరు,జనవరి28,ప్రభాతవార్త:**




చండూరు మున్సిపాలిటీలో గల గీతావిద్యాలయములో బుధవారం స్వపరిపాలన దినోత్సవంను నిర్వహించారు.విద్యార్థినీ,విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా తమ తమ విధులు నిర్వర్తించి,విద్యార్థి లోకానికి ఉపాధ్యాయులు అందించే సేవల గొప్పతనం గురించి తెలిపారు.ఒక దేశం శక్తి నిర్వీర్యం కావాలంటే ఆ దేశం విద్యా వ్యవస్థను నిర్వీరం చేస్తే చాలు దేశం పతనం ప్రారంభమైనట్టే కనుక గురువులను మనం కాపాడుకోవాలి. నేడు సమాజంలో ఒక డాక్టర్ కావాలన్నా,ఇంజనీర్ కావాలన్నా,లాయర్ కావాలన్నా ముఖ్యమంత్రి,ప్రధాన మంత్రులను తయారుచేసే ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనదని ,ఒకరోజు ఉపాధ్యాయులు నేటి ఉపాధ్యాయుల గొప్పతనాన్ని మాటల రూపంలో వివరించారు.గురువులను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజానికి ఉన్నదని తమ గురువులయొక్క గొప్పతనాన్ని కొనియాడారు. చిన్నారులను అధికారులుగా,అనధికారులుగా ఉపాధ్యాయులుగా చూసి సంతోషంతో పాఠశాల కరస్పాండెంట్,ప్రిన్సిపల్ పోలోజు నరసింహచారి మాట్లాడుతూ ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మీరు నిర్వర్తించిన విధులు చాలా సంతోషాన్ని,సంతృప్తిని కలిగించాయని,నిజ జీవితంలో మీరందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామంటూ విద్యార్థులను ఆశీర్వదించారు. ఒక్కరోజు ముఖ్యమంత్రిగా పెండెం రాజు,డిప్యూటీ సీఎంగా గండూరి చరణ్,బోడ కృష్ణవేణి,హోం మినిస్టర్‌గా సంగెపు అక్షయ,విద్యాశాఖ మంత్రిగా తేలుకుంట్ల లహరి,ఆర్థిక శాఖ మంత్రిగా మట్టపల్లి గణేష్,క్రీడాశాఖ మంత్రిగా కంబాలపల్లి రాకేష్,ఆరోగ్యశాఖ మంత్రిగా సిలువేరు ఉదయశ్రీ, అడవులు,పర్యావరణశాఖ మంత్రిగా నాంపల్లి హారిక,రవాణాశాఖ మంత్రిగా గొల్లూరి మనీషా,వ్యవసాయశాఖ మంత్రిగా గంజన బోయిన హర్షిత, ఐటిశాఖ మంత్రిగా సిద్ధి భవాని శంకర్,నీటి పారుదలశాఖ మంత్రిగా కలిమి కొండ బాలాజీ,పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగా వేముల కావేరి,¬ంవిన్యూ మినిస్టర్‌గా జాల నవ్య, ఫుడ్ కార్పొరేషన్ మినిస్టర్‌గా ఇటికాల అంకిత, మునుగోడు ఎమ్మెల్యేగా పసుపులేటి తేజేశ్వర్,మెంబర్ అఫ్ పార్లమెంట్ నాంపల్లి రామ్‌చరణ్,అసెంబ్లీ స్పీకర్‌గా బొల్లం సుచిత్ర , జిల్లా కలెక్టర్‌గా సంకోజు జ్యోత్స్న,జిల్లా ఎస్పీగా దోటి అంజలి,జిల్లా విద్యాశాఖ అధికారిగా మహేశ్వరం మాధురి, మండల విద్యాధికారిగా బొమ్మరబోయిన నవ్యశ్రీ, పాఠశాల కరస్పాండెంట్‌గా పోలోజు శ్రీనిధి,ప్రిన్సిపల్‌గా బుసిగంపల వైష్ణవి, తంగళ్ళపల్లి నందిని,తదితర విద్యార్థులు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజాపంపిణీలో నిర్లక్ష్యం వహించరాదు

..మాచన రఘునందన్

**చండూరు,జనవరి28,ప్రభాతవార్త:**



ప్రజా పంపిణీ వ్యవస్థలో నిర్లక్ష్యం వహించరాదని పౌరసరఫరాలశాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ హెచ్చరించారు. బుధవారం ఆయన చండూరు పౌర సరఫరాల సంస్థ గిడ్డంగిని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్ణీత గడువులో గా చౌక దుకాణాలకు స్టాక్ చేరవేయాలన్నారు.గిడ్డంగిలోఉన్న స్టాక్ వివరాలను రికార్డుల్లో పొందుపరచడంలో నిర్లక్ష్యంగా ఉన్న గిడ్డంగి ఇన్‌ఛార్జ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మెదటి రోజు ముగ్గురు అభ్యర్థులు నాలుగు సెట్ల నామినేషన్లు




**చండూరు,జనవరి28,ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ దాఖలుకు మెదటిరోజు చండూరు మున్సిపాలిటీలో బుధవారం ముగ్గురు అభ్యర్థులు నాలుగు సెట్ల నామినేషన్‌లు దాఖలు చేసినట్లు ఎన్నికల జిల్లా సహాయ అధికారి మల్లేశం తెలిపారు. 1, 2 వార్డులలో స్వతంత్ర అభ్యర్థులు, 4వ వార్డులో ఒక అభ్యర్థి కాంగ్రెస్, జనసేన పార్టీల తరుపున రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు.

# శంభో హర హర మహాదేవ..

## భక్తి పరవశంతో అగ్ని గుండాలు కార్యక్రమం

## నిప్పుల పై నడక....సర్వపాపహరణం అని నమ్మిక....

## నిప్పులపై నడిచిన ఆర్ డి ఓ, ఇతర అధికారులు







**నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి 28** భక్త శుభంకరుడు, భవభయహరుడు, సమస్త లోక లయకారకుడు రామలింగేశ్వర స్వామి సర్వపాపాలను హరిస్తాడు అని భక్తుల నమ్మిక. అటువంటి భక్త సులభుడు అయినటువంటి నల్లగొండ జిల్లా, నార్కట్పల్లి మండలం, చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహింపబడుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం తెల్లవారుజామున సమస్త పాప క్షయకరిని అయిన స్వామివారి అగ్నిగుండాలు కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తెల్లవారుజామున స్వామి వారిని గర్భాలయం నుండి కార్యక్రమ వేదిక వరకు డోలు సన్నాయి మేళ తాళాలతో పర్వత వాహనంపై ఊరే గింపుగా ఆలయ అర్చకులు అధికారులు తీసుకువచ్చారు. పరమేశుని బ్రహ్మోత్సవాలలో భాగంగా కళ్యాణ్ ఉత్సవం అనంతరం స్వామివారి అగ్నిగుండాలు ఎంతో కీలకమైనవి అతి పవిత్రమైనవి. చెరువుగట్టు జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో అగ్నిగుండాలు వార్షిక బ్రహ్మోత్సవాల సమయంలో ఒక ప్రధాన ఆచారం భక్తులు ఎటువంటి నొప్పి బాధ వంటి రుగ్మతల నుండి తప్పించుకోవడానికి భక్తి మరియు విశ్వాసాన్ని సూచిస్తూ మండుతున్న బొగ్గులపై నడుస్తారు తమకు కాలిన గాయాలు ఈతి బాధలు వంటి వాటి నుండి స్వామి రక్షిస్తాడని నమ్మి వేలాది మంది భక్తులు వేడివేడి నిప్పులపై నడుస్తూ ఉంటారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం వీర ముష్టి వంశీయులతో మొదటి పూజ నిర్వహించిన అనంతరం ప్రభలతో ఆలయ అర్చకులు నిప్పుల గుండాలపై నడిచారు. శివ శివ శంకర హర హర మహాదేవ అంటూ భక్తులు భగభగ మండే నిప్పులపై నడుస్తూ తమ బాధలను తొలగించాలని పరమశివుని వేడుకున్నారు. స్వామి వారి అగ్నిగుండాలు కార్యక్రమంలో నిప్పుల పై నడిచిన వారికి ఉన్న బాధలు తొలగిపోవడంతో పాటు భవిష్యత్తులో ఎటువంటి రోగాలు, రుగ్మతలు సంభవించవని భక్తుల నమ్మిక. ఎటువంటి దుష్టశక్తులు దరిచేరవని వారి విశ్వాసం. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు అగ్నిమాపక సిబ్బంది పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. నల్లగొండ జిల్లా రెవెన్యూ అధికారి వై అశోక్ రెడ్డి తొలిత అగ్నిగుండాలలో నడిచి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో బ్రహ్మోత్సవాలు నిర్వహింపబడుతున్నాయని పోలీసు రెవెన్యూ అగ్నిమాపక తదితర అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాలు ఎంతో విజయవంతంగా నిర్వహిస్తున్నారని, ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు సహకరించిన అధికారులు భక్తులు అందరికీ అభినందనలు తెలిపారు. కార్యక్రమాలలో ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ భాస్కర్,కార్య నిర్వహణ అధికారి ఎస్ మోహన్ బాబు, డి.ఎస్.పి శివరాంరెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ వారాల రమేష్, కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, నాయకులు గడుసు శశిధర్ రెడ్డి, సీఐ నాగరాజు, ఎస్సై విష్ణుమూర్తి, జిల్లాలోని అన్ని మండలాల సీఐ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది స్థానికులు వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్వామిని దర్శించుకున్న చిరుమర్తి

## ఏర్పాట్లపై అసహనం..





**నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి 28** ఎంతో ప్రాశస్తం కలిగిన ప్రసిద్ధ శైవక్షేత్రమైన చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొనేందుకు లక్షలాదిగా వచ్చే భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించకపోవడంపై నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అసహనం వ్యక్తం చేశారు. బుధవారం స్వామివారి అగ్నిగుండాలు కార్యక్రమంలో పాల్గొనేందుకు స్థానిక నాయకులు కర్తలతో కలిసి స్వామివారిని దర్శించుకుని గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ అర్చకులు, కార్యనిర్వహణ అధికారి ఎస్ మోహన్ బాబు ఆయనను పూర్ణకుంభంతో ఆహ్వానించి ప్రత్యేక పూజ, అర్చనలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలను, వేదాశీస్సులను అందజేశారు. ఈ సందర్భంగా పత్రిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు వారం పది రోజుల ముందే అన్ని కార్యక్రమాలకు సంబంధించిన అనుమతులు తీసుకొని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాల్సిన అధికారులు ఒకరోజు ముందుగా అనుమతులు లభించడంతో పూర్తి కార్యక్రమాలు నిర్వహించ లేక పోయారని అన్నారు. టెండర్ల ప్రక్రియ గాని ఇతర ఏ అంశాలకు సంబంధించిన టెండర్లను పత్రికాభిముఖంగా కాకుండా లోలోపలే పూర్తి చేసి ఉత్సవాలకు సన్నద్ధమయ్యారని ఆరోపించారు. దీనిపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ మేకల అరుణ రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఖమ్మంపాటి వెంకటయ్య, మేకల కరుణాకర్ రెడ్డి, బోయపల్లి శ్రీనివాస్, కొండూరు శంకర్, చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్, బొబ్బలి దేవేందర్, బాలం బిక్షం, శంకర్, పుల్లెంల వెంకట్, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్ ను సందర్శించిన ఆర్డిఓ అశోక్ రెడ్డి

**చిట్యాల, జనవరి 28, ప్రభాతవార్త** మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా ప్రశాంతంగా జరగడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ అశోక్ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం మున్సిపాలిటీ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ, మార్కెట్ కార్యాలయంలో గల పోలింగ్ బూత్లను ఆయన పరిశీలించారు. తాసిల్దార్ విజయ, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.






# చిట్యాల మున్సిపల్‌లో మొదటి రోజు 9 నామినేషన్లు దాఖలు

**అయ్యాయి చిట్యాల, జనవరి 28, ప్రభాతవార్త**

చిట్యాల మున్సిపాలిటీ లో మొత్తం 12 వార్డు లు ఉండగా మొదటి రోజు 9 నామినేషన్లు దాఖలు అయ్యాయని కమిషనర్ దండు శ్రీనివాస్ తెలిపారు. బి ఆర్ ఎస్ పార్టీ తరుపున 1, 5, 6, 7, 9, 10, 12 వ వార్డులలో ఏడుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, సీపీఐ నుండి 2వ వార్డు కు, బిజెపి నుండి 6 వ వార్డు కు ఒక్కొక్క నామినేషన్లు దాఖలు చేశారు.

# పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారంతో నిర్మించిన నూతన ఆడిటోరియం ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 28** నకిరేకల్ మండలం నోముల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారంతో నిర్మించిన నూతన ఆడిటోరియంను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యా సంస్థల బలోపేతమే సమాజ అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని, ఇటువంటి కార్యక్రమాలు ఇతర గ్రామాలకు ఆదర్శంగా మారుతాయని అన్నారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలి

## ఎంఈఓ అంబటి అంజయ్య



**కట్టంగూర్, జనవరి 28, ప్రభాతవార్త,** విద్యార్థులు సైన్స్‌పై మక్కువ పెంచుకొని కొత్త విషయాలను నేర్చుకునే విధంగా వారికి తర్ఫీదు ఇవ్వాలని మండల విద్యాధికారి అంబటి అంజయ్య అన్నారు. ఫిబ్రవరి 2026లో నిర్వహించనున్న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ ను బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కట్టంగూర్ ఆవరణలో నిర్వహించారు. ఫిజికల్ సైన్స్ టీచర్ల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో మండల స్థాయిలో ప్రథమ బహుమతిను జి.వరుణ్ తేజ్ (జెడ్పిహెచ్ఎస్, కట్టంగూర్) సాధించారు. ద్వితీయ స్థానంను వి. వర్షిని (జెడ్పిహెచ్ఎస్, కట్టంగూర్), డి. రిషిత (జెడ్పిహెచ్ఎస్, చెరువు అన్నారం) సాధించారు. మండల స్థాయిలో గెలుపొందిన ఈ విద్యార్థులకు జనవరి 31న జిల్లా స్థాయి పోటీలు నిర్వహించను న్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు వాణి, తేజస్విని, కోటి లింగయ్య, బర్ల చిన్న చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ వికాసానికి యువశక్తే మూలాధారం

## గ్రామ స్వరాజ్యానికి బాటలు వేస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం
## పుస్తక జ్ఞానం నుంచి.. సామాజిక విజ్ఞానం వైపు..!
### ఎన్ఎస్ఎస్ శిబిర అనుభవాలు

**కనగల్ జనవరి 28, ప్రభాతవార్త:** కనగల్ మండలం దొరెపల్లి గ్రామంలో నాగార్జున ప్రభుత్వ కళాశాల (అటానమస్) ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన శీతాకాల ప్రత్యేక శిబిరం 7 రోజుల పాటు విస్తృత కార్యక్రమాలతో విజయవంతంగా సాగింది. సమాజ సేవయే పరమా వధిగా ఖినేను కాదు.. మనంభి అనే నినాదంతో సాగే జాతీయ సేవా పథకం యువతను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇటీవల కనగల్ మండలం దొరెపల్లి గ్రామంలో వారం రోజుల పాటు జరిగిన ఎన్.ఎస్.ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం కేవలం విద్యార్థుల కార్యక్రమం గానే కాకుండా, గ్రామ పరివర్తనకు ఒక వేదికగా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు సమావేశానికి పలువురు అతిథులు హాజ రయ్యారు.

**1.ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డా రమణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ..**



ఎన్.ఎస్.ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరాలు యువతను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దే మహత్తర వేదికలు అని అన్నారు. విద్యార్థులు తరగతి గదులకే పరిమితం కాకుండా, గ్రామీణ జీవన విధానం, ప్రజల సమస్యలు, సామాజిక అవసరాలను ప్రత్యక్షంగా అవగాహన చేసుకోవడానికి ఈ శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు."నాట్ మీ, బట్ యూ" అనే ఎన్.ఎస్.ఎస్ నినాదాన్ని వాలంటీర్లు అక్షరాలా ఆచరణలో చూపారని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు సమాజ హితాన్ని దృష్టిలో పెట్టుకొని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

**2. సభాధ్యక్షులుగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ..** ఎన్.ఎస్.ఎస్ శిబిరాలు విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి మూల స్తంభాలుగా నిలుస్తాయని అన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత,



సమయపాలన వంటి విలువలను పెంపొం దించడంలో ఈ శిబిరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ శిబిరం ద్వారా వాలంటీర్లు గ్రామాభివృద్ధిలో భాగస్వాములై, ప్రజలతో మమేకమై పనిచేశారని, ఇది వారి భవిష్యత్ జీవితానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రత్యేక శిబిరం ద్వారా విద్యార్థులు చదువుతో పాటు సమాజానికి సేవ చేయాలనే ఆలోచన బలపడుతుందని అన్నారు.

**3.ప్రోగ్రామ్ ఆఫీసర్ నర్సింగ్ కోటయ్య మాట్లాడుతూ..** ఈ శీతాకాల ప్రత్యేక శిబిరం



వాలంటీర్లకు సేవ, క్రమశిక్షణ, బాధ్యత అనే విలువలను నేర్పిన జీవన పాఠశాలగా మారిందని అన్నారు. ఏడు రోజుల పాటు వాలంటీర్లు నిరంతరం సేవా కార్యక్రమాల్లో పాల్గొని, గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం అందించారని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలు, మహిళా సాధికారత, ఓటరు అవగాహన వంటి అంశాలపై నిర్వహించిన కార్యక్రమాలు గ్రామ ప్రజల్లో చైతన్యం పెంచాలని అన్నారు. గ్రామస్తుల సహకారం కళాశాల యాజమాన్యం మద్దతుని ఈ శిబిరం విజయవంతమైందని పేర్కొంటూ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

**విద్యార్థుల అభిప్రాయాలు:**

**4. కొత్త లోకేష్ ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్, బి.ఏ తృతీయ సంవత్సరంలోకేష్ మాట్లాడుతూ..** ఈ శిబిరం తన జీవితంలో ఒక మలుపుగా మారిందని అన్నారు. గ్రామంలో ప్రజలతో కలిసి పని చేయడం ద్వారా సమాజంలోని సమస్యలను లోతుగా అర్థం చేసుకున్నానని తెలిపారు. శ్రమదానాలు, అవగాహన సదస్సులు, ర్యాలీల ద్వారా సేవ చేయడం వల్ల సేవాభావం మరింత



బలపడిందని అన్నారు. ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్‌గా పనిచేయడం తనలో బాధ్యతాయుత పౌరుడిగా మారాలనే ఆలోచనను పెంచిందని, భవిష్యత్తులో కూడా సమాజ సేవలో ముందుంటానని తెలిపారు.

**5. పెరుమాళ్ళ నిశ్చల – ఎన్.ఎస్.ఎస్**



**వాలంటీర్, బి.ఏ ప్రథమ సంవత్సరం**

పెరుమాళ్ళ నిశ్చల మాట్లాడుతూ.. తొలిసారి ఎన్.ఎస్.ఎస్ శిబిరంలో పాల్గొనడం తనకు అమూల్యమైన అనుభవాన్ని ఇచ్చిందని అన్నారు. గ్రామ సేవలో భాగస్వామిగా నిలవడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరిగిందని, ప్రజల సమస్యలను అర్థం చేసుకునే దృక్పథం ఏర్పడిందని తెలిపారు. ఈ శిబిరం చదువుతో పాటు సమాజానికి సేవ చేయాలనే భావనను బలంగా నాటిందని, భవిష్యత్తులో కూడా ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటానని స్పష్టం చేశారు. దొరెపల్లిలో జరిగిన ఈ ఎన్.ఎస్.ఎస్ శిబిరం కేవలం ఏడు రోజుల కార్యక్రమం కాదు.. అది ఆ గ్రామంలో నాటిన మార్పుల విత్తనం. విద్యార్థుల్లో సేవా స్ఫూర్తిని, గ్రామస్తుల్లో సామాజిక చైతన్యాన్ని నింపడంలో ఈ శిబిరం నూటికి నూరు శాతం విజయం సాధించింది. ఇటువంటి కార్యక్రమాలు ప్రతి కళాశాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జరిగినప్పుడే దేశం నిజమైన ప్రగతి పథంలో పయనిస్తుంది. అదేవిధంగా, ఏడు రోజుల పాటు నిరంతరం సేవా కార్యక్రమాల్లో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేసిన ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లను కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా సమాజాభివృద్ధికి తమ వంతు కృషి కొనసాగిస్తామని నిర్వాహకులు వెల్లడించారు.




## ఉపాధి హామీ నర్సరీ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

ప్రతి గ్రామంలో 100 మంది ఉపాది హామీ కూలీలను పెంచాలి

జిల్లా డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి



**పెద్ద అడిశర్ల పల్లి,28 జనవరి ప్రభాతవార్త:** నర్సరీల పనుల్లో నిర్లక్ష్యం చేయవద్దని, ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులను వేగవంతంగా చేపట్టాలని డిఆర్డిఏ పి డి శేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పీఏపల్లి మండల కేంద్రంలోని నర్సరీ పనులను బుధవారం నాడు ఆయన పరిశీలించారు. అనంతరం మండలంలోని 25 గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు,నర్సరీ పనుల పురోగతి గురించి ఉపాధి సిబ్బందిని అడిగి తెలుసుకొని,వారికి పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీల్లో బ్యాగు పిల్లింగ్ త్వరగా పూర్తి చేసి అందులో అవసరమైన మొక్కలు నాటి పెంచాలని సూచించారు, మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు, ప్రతి గ్రామం నుంచి 100 మంది కూలీలు పనులకు వచ్చే విధంగా చూసుకోవాలనే ఉన్నారు, పనుల విషయంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది, మండల స్థాయి అధికారులు గ్రామాల్లో సందర్శించి ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో వచ్చే విధంగా చూసుకోవాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ చంద్రమౌళి, ఏపీవో శ్రీనివాస్,ఇన్చార్జి ఈసీ దశరథ్ రెడ్డి,టెక్నికల్ అసిస్టెంట్లు అంజయ్య, ధరంసింగ్ ఫీల్డ్ అసిస్టెంట్ నగేష్ పాల్గొన్నారు,

## దేవరకొండ మున్సిపాలిటీలో మొదటి రోజు 10 నామినేషన్ దాఖలు

**దేవరకొండ (పెద్ద అడిశర్లపల్లి)28 జనవరి ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో మొదటి రోజు నామినేషన్ ప్రక్రియ ఉపందుకుంది, దేవరకొండలో మొత్తం 20 వార్డులకు గాను 10 మంది అభ్యర్థులు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు, కాంగ్రెస్ పార్టీ నుంచి ఆరుగురు, బిజెపి పార్టీ నుంచి ముగ్గురు, బిఆర్ఎస్ పార్టీ నుంచి ఇద్దరు నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది,

## నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ నామినేషన్ స్వీకరణ కేంద్రంను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు ఎన్నికల ప్రవర్తన నియమావళి కచ్చితంగా అమలు

**నల్గొండ. ప్రభాతవార్త. ప్రతినిధి .జనవరి 28** నల్లగొండ జిల్లాలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు – 2026ను దృష్టిలో ఉంచుకొని, నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలో పక్కన ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో అమలులో ఉన్న ఏర్పాట్లు, అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు అనుసరిస్తున్న విధానం, ప్రవేశ–నిష్క్రమణ మార్గాలు, క్యూలైన్లు, పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నిర్వహణ తదితర అంశాలను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. అభ్యర్థులు, వారి ప్రతినిధులు మరియు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. నామినేషన్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 100 మీటర్ల పరిధిలో నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాల్సిందేనని, అనుమతి లేకుండా గుంపులుగా చేరడం, నినాదాలు చేయడం, జెండాలు, బ్యానర్లు ప్రదర్శించడం, ర్యాలీలు నిర్వహించడం వంటి చర్యలకు అవకాశం లేదని స్పష్టం



చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలుగా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద మరియు పరిసర ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా, ప్రత్యేక గస్తీ బృందాల ఏర్పాటు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ అవసరమైనప్పుడు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులపై కఠినంగా వ్యవహరించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. నామినేషన్ ప్రక్రియ మొత్తం శాంతియుతంగా, పారదర్శకంగా, భయరహిత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు, అభ్యర్థులు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీస్ శాఖకు సహకరించాలని, ఎన్నికల నియమాలను గౌరవించాలని ఆయన కోరారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డీఎస్పీ శివరాం రెడ్డి, ఎస్.బి సీఐ రాము, 2 టౌన్ ఎస్ఐ సైదులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రెడ్లరేపాక గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేసిన ఎంపీడీవో

**వలిగొండ జనవరి 28 ప్రభాతవార్త**

: మండలంలోని రెడ్లరేపాక గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలేందర్ రెడ్డి, నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ దేశబోయిన బాలస్వామి, గ్రామ కార్యదర్శి తో కలిసి గ్రామాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హైస్కూల్‌లో నిర్మాణంలో ఉన్న కాంపౌండ్ వాల్ పనులను పరిశీలించి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. అమృతం తెలియజేసిన సమస్యలను తెలుసుకుని తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి, సిబ్బంది హాజరు రిజిస్టర్లు, ఆహార నిల్వలు, భోజన నాణ్యతను పరిశీలించారు. పిల్లలతో మాట్లాడి భోజనం నాణ్యతపై వారి అభిప్రాయాలు తెలుసుకొని, వంద శాతం హాజరు ఉండేలా సూచించారు. అనంతరం ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి, సిబ్బంది హాజరు, అవుట్ పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించారు. రోజువారీ రోగుల సంఖ్య, అందుబాటులో ఉన్న మందుల నిల్వలపై వివరాలు అడిగి



తెలుసుకున్నారు. రోగులకు సిబ్బంది నిబద్ధతతో, శ్రద్ధతో చికిత్స అందించాలని సూచించారు. అదేవిధంగా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. కాంట్రాక్టర్‌ను త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసి, ప్రగతి నివేదికను అందించాలని ఆదేశించారు. గ్రామ నర్సరీని సందర్శించి, అందుబాటులో ఉన్న మొక్కలు, మొక్కల పెంపకాన్ని పరిశీలించారు. గ్రామంలో నాణ్యమైన మొక్కలు నాటాలని తద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్తులో పర్యావరణం లో ఆక్సిజన్ స్థాయి పెరుగుతుందని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల భాగస్వామ్యం ఉండాలి

**భువనగిరి రూరల్ జనవరి 28 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని గ్రామాలలో నిర్వహించే అభివృద్ధి పనులను సర్పంచుల తీర్మానంతో నిర్వహించాలని సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జె పాండు లు అన్నారు. బుధవారం బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో సర్పంచుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి మండల పరిధిలో హెచ్ఎండిఏ నిధులు 9 కోట్లు మంజూరు కాగా ఇట్టి కాంట్రాక్టు పనులను సర్పంచులను సంప్రదించకుండా స్థానిక శాసనసభ్యులు ఒకే కాంట్రాక్టర్ కు మొత్తం పనులను అప్పగించడమే కాకుండా అభివృద్ధి పనులకు సంబంధించిన లొకేషన్స్, ఇస్టిమేషన్ లేకుండా ఇష్టారీతిన పనులు చేస్తున్నారని అన్నారు. గతంలో అది ఎప్పుడు ఎన్ ఆర్ఈజిఎస్ గ్రాంట్స్ తో గ్రామాలలో మహిళా భవనాలను నిర్మిచడానికి పంచాయతీ తీర్మానాలు




తీసుకొని గుర్తిచడం జరిగినప్పటికీ కాంగ్రెస్ గెలిచిన గ్రామాలకే మహిళా భవనాలను కేటాయించడం తగదని అన్నారు. గతంలో పార్టీలకతీతంగా సర్పంచ్ లను గౌరవించే సంప్రదాయాన్ని నియోజకవర్గం వ్యాప్తంగా కొనసాగించారాని గుర్తుచేశారు. ఇప్పటికైనా అనిల్ కుమార్ రెడ్డి, అధికారులు పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అతికం లక్ష్మి నారాయణ గౌడ్, గోద శ్రీనివాస్ గౌడ్, డా ర్యాకల శ్రీనివాస్, నీల ఓంప్రకాష్ గౌడ్, పడాల వెంకటేష్, నాగెల్లి రమేష్ గౌడ్, కంకాల కిష్టయ్య, కొండూరి సత్యనారాయణ, కొమ్మగాని నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# 19 డిపార్ట్మెంట్లకు బాస్ మీరే

ఎంపీడీవో రాజా త్రివిక్రమ్ పారదర్శకంగా సర్పంచులు పాలన సాగించాలి.

.. అధికారం పట్ల పూర్తి అవగాహన చేసుకోవాలి...

**బొమ్మలరామారం జనవరి 28 ప్రభాతవార్త:**

గ్రామాలలో ఉండే 19 డిపార్ట్మెంట్లకు మీరే బాస్ అని ఎంపీడీవో రాజా త్రివిక్రమ్ అన్నారు. బుధవారం నాడు మండలంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో సర్పంచుల శిక్షణ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి డిపార్ట్మెంట్ కు సర్పంచులే బాస్ అని కానీ అన్ని డిపార్ట్మెంట్లపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. గ్రామాలలో తీర్మానం చేసేటప్పుడు ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని ప్రభుత్వానికి సంబంధించినటువంటి తీర్మానాలలో సర్పంచులు చేయకపోతే ప్రభుత్వ ఉద్యోగి గ్రామసభ నిర్వహించి తీర్మానం చేసే పరిస్థితి ఉంటుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ అభివృద్ధిలో ప్రతి సర్పంచ్ లెక్కలు ఎంబి రూపంలో రికార్డులను ఎప్పటికప్పుడు సరిచేసుకోవాలని ఆడిట్ చేసుకోవాలని




ఆయన సూచించారు. అధికారులతో పనిచేసుకొని గ్రామాలను అభివృద్ధి పరచాలని ఆయన సూచించారు.... అనంతరం ఆయా గ్రామ సర్పంచులు మండల అధికారులకు పరిచయ కార్యక్రమం చేపట్టారు.... కొత్తగా గ్రామపంచాయతీల సర్పంచులకు మండల అభివృద్ధి అధికారుల తరఫున సన్మాన కార్యక్రమం చేపట్టారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ రావు భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వైస్ రాజేష్ పైలెట్ ఎంఈఓ రోజా రాణి. ఎంపీఓ శ్రీమాలిని పర్యవేక్షకులు జ్ఞాన ప్రకాష్ రెడ్డి. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు. సర్పంచులు పాల్గొన్నారు..

# నిర్ణీత గడువులోపు గణనను పూర్తి చేయాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ .భాస్కర్ రావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లాలో జరుగుతున్న ఏడవ చిన్ననీటి తరహా పథకాల గణనను నిర్ణీత గడువులో వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏడవ చిన్ననీటి తరహా పథకాల గణనపై ఏఈఓలు, సంబంధిత అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గణనను నిర్ణీత సమయంలో పూర్తి చేయడంలో ఆలస్యం జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ గణనను ఏఈఓలు, జీపీవోలు మరియు డీఆర్డీఏకు చెందిన సిబ్బంది నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ నెల 31వ తేదీ లోపు గణన ప్రక్రియను పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో సీపీవో వెంకటరమణ, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# యమాగని బక్కయ్య గౌడ్ మృతదేహానికి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నివాళులు



**గుండాల, జనవరి 28 ప్రభాతవార్త**

:మండలం సుద్దాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యమాగాని బక్కయ్య గౌడ్ మృతదేహానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తాటి చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడటంతో యమాగని బక్కయ్య గౌడ్ మృతి చెందడం అత్యంత బాధాకరమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. అదేవిధంగా బీర్ల ఫౌండేషన్ సహకారంతో మృతుని కుటుంబానికి రూ.10,000/ ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ పరంగా అందే అన్ని సంక్షేమ పథకాలు మృతుని కుటుంబానికి అందేలా పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## భువనగిరి వార్త



# గురుకుల విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**అడ్డగూడూరు, జనవరి 28 ప్రభాతవార్త:**



అడ్డగూడూరు సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో అమ్మ ఆదర్శ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న 80 మంది విద్యార్థినులకు బుధవారం పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఝాన్సీ విద్యార్థినులకు ప్యాడ్లను అందజేశారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ ఫౌండేషన్ చైర్మన్ ఎర్రోళ్ల సురేష్ మాట్లాడుతూ విద్యార్థినులు పరీక్షలను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. విద్యలో ఇలాంటి సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిప్పలపల్లి పరుశరాములు, ముక్కాముల శంకర్, పనస మహేష్, గుంటికాడి శంకర్, శ్రీశైలం, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మొదటి రోజు మూడు నామినేషల్లు దాఖలు

**మోత్కూర్ జనవరి 29 ప్రభాతవార్త**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం మోత్కూర్ మున్సిపాలిటీ 12 వార్డులకు గాను మూడు నామినేషన్లు దాఖలు అయినట్లు మునిసిపల్ ఎన్నికల అధికారి కే సతీష్ కుమార్ తెలిపారు. మూడో వార్డులో ఒక నామినేషన్, నాలుగో వార్డ్ లో ఒక నామినేషన్, 12వ వార్డులో ఒక నామినేషన్, మూడు వార్డులలో ఇందిరా కాంగ్రెస్ పార్టీ నుండి అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నట్లు కమిషనర్ ఎన్నికల అధికారి సతీష్ కుమార్ తెలిపారు.

# సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా

**బొమ్మలరామారం జనవరి 28 ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా మాచనేపల్లి గ్రామ సర్పంచ్ దాసరి సూర్య ప్రకాష్ రెడ్డిని బుధవారం సర్పంచ్ అందరూ కలిసి ఏకగ్రీవంగా మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ధీరావత్ బిక్షపతి లక్ష్మీ తండ. సర్పంచ్ బానోతు కవిత కుమార్ తిరుమలగిరి సర్పంచ్. కార్యదర్శులుగా దీరావత్ సునీత వెంకటేష్ రామస్వామి తండా. సర్పంచ్ మచ్చ పద్మ ప్యారారం. సర్పంచ్ సహాయ కార్యదర్శులుగా సుంచు స్వామి రామలింగంపల్లి సర్పంచ్. పరిద శంకరయ్య హాజీపూర్ సర్పంచ్. మాలోతు తారరాజు యావపురం సర్పంచ్. దీరావత్ మంగ్యా గోవింద్ తండా సర్పంచ్. ఎన్నుకున్నారు. అనంతరం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దాసరి సూర్యప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచుకొని బాధ్యత ఇచ్చినందుకు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు మండల పార్టీ అధ్యక్షుడు సింగిర్తి మల్లేశం కు భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్ పైలెట్ కు ముఖ్యంగా సర్పంచులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సర్పంచుల సమస్యలపై పోరాడుతానని గ్రామాలలో ప్రభుత్వం తరపున వచ్చే ప్రతి పథకం మండలంలోని ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు

## బారాస నుండి కాంగ్రెస్ లో పలువురి చేరిక

**మిర్యాలగూడ, జనవరి 28. ప్రభాతవార్త:.**

మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ చెందిన ఆరవ వార్డు కాంగ్రెస్ నాయకులు అంబటి కృష్ణ, అ డావత్ అశోక్ నాయక్ ల ఆధ్వర్యంలో పలువురు బారాస నాయకులు ఎమ్మెల్యే బిఎల్ఆర్ సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన పోచంరెడ్డి మోహన్ రెడ్డి, కన్నె కంటి నవీన్, గడ్డం గోపి, దూది గాని పిచ్చయ్య తదితరులకు కాంగ్రెస్ పార్టీ కండవులు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత కొత్త తేడా లేకుండా కాంగ్రెస్ నాయకులందరూ సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించి పట్టణ సమగ్రాభివృద్ధిలో భాగస్వాములు



కావాలన్నారు. పట్టణంలోని ఆవాస వార్డుల సమగ్ర అభివృద్దే ధ్యేయంగా అందరం కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే వెన్నెముకని వారి సంక్షేమ కొరకు పార్టీ కట్టుబడి ఉందన్నారు. కష్టపడి పని చేసే వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ నాయకులు హైమద్ ఖాన్ తో పాటు పాతరబోయిన వెంకటయ్య, బుజ్జిబాబు, ఆంజనేయులు, పల్ల శ్రీను, బిక్షం, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.




## సీఏం కప్ 2026 మండల స్థాయి క్రీడల నిర్వహణ

**మాడుగులపల్లి, జనవరి 28ప్రభాతవార్త**

పాఠశాల విద్యార్థుల లో, శారీరక పెరుగుదల, మానసిక ఉల్లాసం క్రీడా నైపుణ్యం పెంపొందించుటకు తెలంగాణ ప్రభుత్వం, పాఠశాల విద్యార్థుల కు నిర్వహిస్తున్న సీఎం కప్ 2026 క్రీడా పోటీలను, అండర్ 19 విభాగం లో, వాలీ బాల్, ఫుట్ బాల్, ఖో ఖో అథ్లెటిక్స్ ను. యోగ లో అన్ని తరగతుల విద్యార్థులకు, ఈ నెల 30 న, మండల కేంద్రం లోని, సేవంత్ డే ఉన్నత పాఠశాలలో నిర్వహించను న్నట్లు ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు తిరిగి నియోజకవర్గం స్థాయిలో ఆడానున్నట్లు, క్రీడా నిర్వహణ కమిటీ చైర్మన్ ఎంపిడిఓ వంశీదర్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో మండలంలోని ప్రతి పాఠశాల విద్యార్థులు పాల్గొనేలా, చూడాలన్నారు. పూర్తి వివరాలకు 99121 49213 పాములపాడు ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కస్తూరి రవీందర్ ను సంప్రదించలన్నారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాల పరిశీలన

**సబ్ కలెక్టర్ నారాయణ అమిత్**

**మిర్యాలగూడ, జనవరి 28. ప్రభాతవార్త:.**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల కమిషన్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం బుధవారం నోటిఫికేషన్ గా జారీ తో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొదలైంది. అందులో భాగంగానే పట్టణంలోని 48 మున్సిపల్ వార్డులలో బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో భాగంగా స్థానిక అంబేద్కర్ భవన్, మహాత్మ జ్యోతిబాపూలే భవన్ లో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో అంబేద్కర్ భవన్ ను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలెం పాటి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ స్వీకరించే 24వార్డుల నామినేషన్ స్వీకర్లకు సంబంధించి అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యంగా కూడా ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి రిటర్నింగ్ అధికారులకు పలు



సూచనలు చేశారు. నామినేషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డేస్క్, అవసరమైన టేబుల్స్ తదితరం లను పరిశీలించి ప్రక్రియ సజావుగా జరిగేలా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసిల్దార్ పి. శ్రీనివాస్, డి ఈ వెంకన్న, పట్టణ సిఐలు జెట్టి సోమ నరసయ్య నాగభూషణరావు, మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య యాదవ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## మూడో వార్డు కౌన్సిలర్ గా నామినేషన్ దాఖలు చేసిన లక్ష్మయ్య



**తిరుమలగిరి జనవరి 28 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలిటీలోని మూడవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేశారు రెండవ సాధారణ పురపాలక ఎన్నికల ప్రక్రియలో భాగంగా తిరుమలగిరి మున్సిపాలిటీ మూడవ వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కందుకూరి లక్ష్మయ్య తొలి రోజు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను మూడో వార్డులో పోటీలో ఉన్నాను వార్డు సభ్యులు నన్ను ఆదరించి గెలిపిస్తే అవార్డులో సమస్యలను పరిష్కరిస్తానని ఆయన చెప్పారు ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా నెం క్లస్టర్లో తమ పత్రాలను బలపరిచిన అభ్యర్థులతో కలిసి సమర్పించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో తొలి రోజు 4 నామినేషన్ దాఖలు







**మిర్యాలగూడ, జనవరి 28 ప్రభాతవార్త**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కాగా తొలి రోజు 4 నామినేషన్లు దాఖలు అయినట్లు సహాయ జిల్లా ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ జె. శ్రీనివాస్ తెలిపారు. నామినేషన్లను దాఖలు చేసేందుకు మిర్యాలగూడ మున్సిపాలిటీలోని 48 వార్డులకు సంబంధించి రెండు నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. జ్యోతిరావు పూలే బీసీ భవన్, అంబేద్కర్ భవన్లో నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయగా బుధవారం 4 వ వార్డు నుంచి కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా పుట్టపాక శ్రీనివాస్ యాదవ్, 26 వార్డు నుంచి బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా పెద్ద బోయిన వెంకటేశ్వర్లు, 29వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా దోనేటి సైదులు , 31 వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థినిగా నల్లగంతుల నాగలక్ష్మి మలు నామినేషన్లు దాఖలు చేసినట్లు సహాయ ఎన్నికల అధికారి కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు.

## ఆంజనేయ స్వామి వార్షికోత్సవానికి మంత్రికి, ఎమ్మెల్యేకు ఆహ్వానించిన కాంగ్రెస్ నాయకులు

**వలిగొండ జనవరి 28 ప్రభాతవార్త**

: మండలంలోని అరూరు గ్రామపంచాయతీ పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి వార్షికోత్సవ లకు రావలసినదిగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఆహ్వాన పత్రికను కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టె డి జనార్దన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి ,తుమ్మల శ్రీనివాస్, తుమ్మల కర్ణాకర్ రెడ్డి, తుమ్మల నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, మాజీ సర్పంచి పోలేపాక చెమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**మాడుగులపల్లి, జనవరి 28ప్రభాతవార్త**



మండలంలోని పూసల పాడు గ్రామంలో, గణతంత్ర దినోత్సవం వేడుకలలో జెండా ఆవిష్కరణ లో భాగంగా తలెత్తిన వివాదం కలెక్టర్ దృష్టికి పొగా. విచారణ నిమిత్తం. ఎం పి ఓ సంగీత వివరణ కోరగా, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ మధ్య ఎలాంటి విబేధాలు లేవని, స్వయంగా పంచాయతీ కార్యదర్శి సంజాయితీ పత్రాన్ని అందచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏంపిఓ మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలనీ పంచాయతీ కార్య దర్శులు గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా ఉండాలని, గ్రామభివృద్ధికి సమన్వయం పనిచేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## 30 ఏళ్ల బాట సమస్యకు పరిష్కారం

**నిడమనూరు ప్రభాతవార్త జనవరి28**

మండలంలోనితుమ్మడం శివారు రెవిన్యూ పరిధిలో నారమ్మ గూడెం గ్రామంలోని సర్వేనెంబర్ 260 లో గత 30 సంవత్సరాల నుండి బాట పంచాయతీ వివాదం ఇరువురి మధ్య జరుగుతుంది. పొంతటి యుగంధర్ రెడ్డి బైరెడ్డి జనార్దన్ రెడ్డి, బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, బైరెడ్డి సత్యనారాయణరెడ్డి వివాదం నడుస్తుంది. ఈ వివాదం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి సూచనలతో మండల తాసిల్దార్ జంగాల కృష్ణయ్యకు అప్పగించడంతో బుధవారంతాసిల్దార్ కృష్ణయ్య నారమ్మగూడెంకు వెళ్లి స్థల పరిశీలన చేసి ఇరు వర్గాలను సంధి కుదిర్చి బాట ఏర్పాటుకు సుగమం చేశారు. 30 ఏళ్లుగా కొనసాగుతున్న వివాదాన్ని సమస్యను పరిష్కరించడం గమనహర్వం. తుమ్మడం జిపిఓ సయ్యద్ నజీర్ సమస్య పరిష్కారానికి కృషి చేశారు. తాసిల్దార్ ఇరు వర్గాల ను సంధి కుదిర్చి ఒప్పంద పత్రాలను రాయించి పెద్ద మనుషులు సమక్షంలో బాట సమస్యను పరిష్కరించారు. నారమ్మ గూడెం సర్పంచ్ బై రెడ్డి వల్లబ్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు నారమ్మ గూడెం గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమం గడ్డం గోవిందరెడ్డి, బైరెడ్డి వెంకటరెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ సక్రమంగా అమలు చేయాలి



**మిర్యాలగూడ, జనవరి 28 ప్రభాతవార్త**

సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు వార్డెన్లు మెనూ సక్రమంగా అమలు చేయాలని మిర్యాలగూడ తహసీల్దార్ శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం పట్టణం లోని ఎస్సి బాలికల హాస్టల్ ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆహార పదార్థాలు పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న మెనూ ఇతర వసతులు సౌకర్యాల గురించి అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమం లో సివిల్ సప్లై డిటి సైదులు, ఆర్ ఐ రామకృష్ణ, వార్డెన్ సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి**

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 28, ప్రభాతవార్త :** మున్సిపాలిటీ ఎన్నికల్లో నియోజకవర్గ కేంద్రమైన హుజూర్ నగర్ లో కారు గుర్తు పై ఓటు వేసి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని బి ఆర్ ఎస్ పార్టీ నియోజక వర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి కోరారు. హుజూర్ నగర్ మున్సి పాలిటీ లోని గ్రామ దేవత ముత్యాలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం 6, 7 వార్డ్ లలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నిక ల్లో అనేక చోట్ల కాంగ్రెస్ పార్టీని నియోజ కవర్గంలో ఓడించారని తిరిగి మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓడి స్తేనే ఇచ్చిన హామీలు నెరవేరే అవకాశం ఉందన్నారు. హుజూర్ నగర్ మున్సిపాలిటీ లో గతంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి మాత్రమే ఉందనే విషయం పట్టణ ప్రజలు గుర్తించాలన్నారు కాంగ్రెస్ మంత్రులు ఎంతో మంది అనేక స్కాములో మునిగిపోయి వున్నారని అక్రమ వాటాల పంచాయతీ తో కొట్టుకోవడం తప్ప



వారికీ అభివృద్ధి పట్టడం లేదన్నారు. నియోజకవర్గం లోని హుజూర్ నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీ లలో బిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్ర మంలో ఎన్నికల పరిశీలకులు కంచర్ల కృష్ణారెడ్డి, రేగేట్ట మల్లికా ర్జున్ రెడ్డి, బి ఆర్ఎస్ నాయ కులు జక్కుల నాగేశ్వర రావు, బెల్లంకొండ అమర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సైదిరెడ్డి, గిన్నిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇరుగు పిచ్చయ్య మాదిగ, కడియం వెంకటరెడ్డి, కే ఎల్ ఎన్ రెడ్డి, మన్నెం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి జగన్ నా యక్, కోలాహలం కృష్ణంరాజు ముస్తఫా, చంద్రమోళి, పలువు రు సర్పంచులు మాజీ సర్పంచు లు తదితర నాయకులు పాల్గొ న్నారు

# మున్సిపల్ ఎన్నికలలో సిపిఐ పోటీ

**నేరేడుచర్ల జనవరి 28 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికల లో మూడు వార్డుల్లో సిపిఐ పోటీ చేస్తుందని సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రకటించారు బుధవారం నేరేడుచర్ల పట్టణ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ పట్టణంలో ఏ వార్డులో ఏ సమస్య ఉన్నా ముందుగా స్పందించేది సిపిఐ పార్టీ అని గుర్తు చేశారు, ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా నిరంతరం ప్రజల మధ్య ఉండి ప్రజల కొరకు పనిచేసే పార్టీ సిపిఐ అని కార్మిక వర్గ శ్రేయస్సు కోసం వారి హక్కుల కోసం విద్యార్థుల యువజన మహిళా హక్కుల కోసం ఇంటి స్థలాల సమస్య పైన రేషన్ కార్డుల సమస్య పైన రైతాంగం ఎదుర్కొంటున్న గిట్టుబాటు ధర కొరకు అనేక ధర్నాలు రాస్తారోకోలు ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ పార్టీది అని తెలిపారు, పట్టణంలోని 12వ వార్డు నుండి నేరేడుచర్ల ప్రాంత పార్టీ నిర్మాణ బాధ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ఆరవవార్డు నుండి మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ. లక్ష్మి, ఎనిమిదవ వార్డు నుంచి ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను సతీమణి జానకి పోటీ చేయనున్నట్లు తెలిపారు ఈ సమావేశంలోమహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.లక్ష్మి, ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు ఊదర వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, బీసీ హక్కుల సాధన సమితి పట్టణ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు

# మెగా టాలెంట్ టెస్ట్‌కు అనూహ్య స్పందన

**అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు**

**నేరేడుచర్ల జనవరి 28 ప్రభాతవార్త** నేరేడుచర్ల లోనిప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ కు అనూష స్పందన లభించింది నేరేడుచర్ల మండలం తో పాటు గరిడేపల్లి పాలకవీడు మండల పరిధిలోని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాల విద్యార్థులు సుమారు 150 మంది ఈ టాలెంట్ లో ఉత్సాహంగా పరీక్షకు హాజరయ్యారు. 40 మార్కులకు గాను నిర్వహించిన ఈ పరీక్షను 45 నిమిషాల గడువు సమయంలో విద్యార్థులు ఎంతో ఆనందంగా పరీక్ష రాశారు ఈ సందర్భంగా ఇన్ చార్జి ప్రిన్సిపల్ పి వెంకటరమణ మాట్లాడుతూ ఊహించిన దానికంటే చాలా ఎక్కువ మంది విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్ లో పాల్గొనడం ఎంతో ఆనందదాయకమన్నారు. దీంతో 10వ తరగతి



విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వాళ్లకు నగదు బహుమతి ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ప్రతి పాఠశాల వారీగా కూడా మొదటి రెండు బహుమతుల కింద మెమొంటోలను కళాశాల వార్షికోత్సవ వేడుకల్లో అందజేస్తామని తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్ విజయవంతం కృషి చేసిన మండలాల ఎంఈఓ లకు, ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# బాల్యవివాహాల విముక్తిపై అవగాహన

**నేరేడుచర్ల జనవరి 28 ప్రభాతవార్త** బాల్య వివాహాల విముక్తి భారత్ 100 రోజుల కార్యాచరణప్రణాళికలో భాగంగా బుధవారం హుజూర్ నగర్ మండల లీగల్ సర్వీస్ కమ్యూనిటీ పి ఎల్ వి ఎస్ మీసాల మధుబాబు ఆధ్వర్యంలో మండలంలోజానాలదిన్న గ్రామంలో బాల్యవివాహాల విముక్తి పై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు, ఈ సందర్భంగాగ్రామ కార్యదర్శి వర్యా నాయక్ మాట్లాడుతూ ఆడపిల్లలకు కనీస వయసు ఆరోగ్యం విద్య మానసిక స్థితి పట్ల తల్లిదండ్రులు సమాజం కనీస అవగాహన ఉండాలని ఈ విషయంలో తల్లిదండ్రులు పాత్ర గొప్పదని లైంగిక వేధింపుల నుండి పిల్లల అశ్లీలత వంటి నేరాల నుండి 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలను నిరోధించడానికి 2012 సంవత్సరంలో పార్లమెంటు ఫోక్సో చట్టాన్ని రూపొందించిందని. మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ చట్టం రూపొందించబడిందని ఈ చట్టం లింగతంగా ఉంటుందని అలాగే పిల్లలపై జరిగే లైంగిక నేరాలని ఈ చట్టం ప్రత్యేక న్యాయస్థానం వివరిస్తుందని వివరించారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గజ్జి సరిత, ఉపసర్పంచ్ వార్డ్ నెంబర్లు అంగన్వాడి టీచర్ బహుజన సామాజిక కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



# మేళ్ళచెరువులో 29 నుంచి సి.యం.కప్ క్రీడలు

**మేళ్ళచెరువు జనవరి 28 ప్రభాతవార్త:**



స్థానిక మండల పరిషత్ కార్యాలయములో బుధవారం జరిగిన సమావేశములో మండల సి.యం. కప్ కన్వీనర్, యం.పి.డి.ఓ. ఖాజాఆజ్గర్అలీ మాట్లాడుతూ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 29వ తేది మరియు 31వ తేది రెండురోజులు సి.యం.కప్ మండల స్థాయి క్రీడలను నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామపంచాయితీ స్థాయిలో రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులంతా ఈ క్రీడలలో పాల్గొనాలని కోరారు. ఎంపికైన క్రీడాకారులు హుజూర్నగర్ నియోజకవర్గస్థాయి సి.యం.కప్ క్రీడలలో పాల్గొంటారని అన్నారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు కొండా ఉపేంధ్రరావు, గంధం రంగారావు, దొంగరి నాగేశ్వరరావు, లక్ష్మీరాజ్యం తో పాటు పలువురు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.




# బాధితులకు చెక్కుల పంపిణీ

**గరిడేపల్లి, జనవరి 28, ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిరుపేదలకు అండగా నిలుస్తుందని గరిడేపల్లి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాందుమియా అన్నారు. మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన లబ్ధిదారులు జుట్టుకుండా రామయ్యకు 60 వేలు, వలిశెట్టి రాజ్యలక్ష్మి కి 29 వేలు, గడ్డమీది లక్ష్మయ్యకు 60 వేలు, అయితగాని లక్ష్మికి 30 వేలు, గుండుమట్టమ్మకు 35 వేల రూపాయల చెక్కులను ఆయన అంత చేశారు. ఈ సందర్భంగా నిరుపేదలైన బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా అందుతున్న డబ్బులు ఆ కుటుంబాలకి వరం లాగా మారాయని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిత్తలూరి వీరస్వామి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కీత సోమయ్య, వార్డు సభ్యులు బండారు సైదులు, బండారు అంజయ్య, ముత్తినేని హరిబాబు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లిలో సీఎం కప్ క్రీడలు ప్రారంభం

**గరిడేపల్లి, జనవరి28, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన గరిడేపల్లి లో మండల స్థాయి సీఎం కప్పు క్రీడలను బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల కమిటీ చైర్మన్ ఎంపీడీవో ఆర్ సరోజ లాంఛనంగా ప్రారంభించారు. మండల స్థాయిలో నిర్వహిస్తున్న ఈ క్రీడలలో పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని మాకు కోరారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆమె తెలిపారు. నైపుణ్యం గల క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో కమిటీ కో చైర్మన్ మండల విద్యాధికారి పి. చత్రునాయక్, కమిటీ సభ్యులు మండల తహసిల్దార్ ఎన్. స్రవంతి, ఫిజికల్ డైరెక్టర్ బి హుస్సేన్, అంబేద్కర్, రాంప్రసాద్, సైదిరెడ్డి, బాబు, ప్రదీప్, సి ఆర్ పి లు ఆర్ రామకృష్ణ, అశోక్ కుమార్ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి హోమములు, అర్చనలు

**మేళ్ళచెరువు జనవరి 28 ప్రభాతవార్త:**



స్థానిక ఆరకల గణపతిస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభు లింగేశ్వరస్వామి ఆలయములో, సువర్ణకాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయములో బుధవారం సందర్భముగా గణపతిహోమములు, అష్టోత్తరశతనామార్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ, భజనలు, గుడిసేవలు, విశేషఆర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నాగెళ్ళ శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయ శర్మ, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణ మాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భటర్ శేమ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణలోనే మొదటి డిఆర్డిఎల్ డైరెక్టర్‌గా రాజపేట వాసి నియామకం

**అంకతి రాజుకు రాజపేటలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనతత్కారం.....**

**. హాజరుకానున్న ఎంపీ ఎమ్మెల్యేలు.....**





**రాజాపేట, జనవరి 28 ప్రభాతవార్త** రాజపేట మండల కేంద్రానికి చెందిన సామాన్య రైతు కుటుంబం అంతటి నరసయ్య లక్ష్మీల చివరి సంతానం అయిన అంకతి రాజు డిఆర్డిఎల్ డైరెక్టర్గా నియమితులై తెలంగాణలోనే మొదటి వ్యక్తిగా రికార్డుల్లోకి ఎక్కారు. దీంతో రాజాపేట భారత దేశంలోనే ప్రత్యేక గుర్తింపు సంతరించుకున్నది. అంకతి రాజుకు నలుగురు అన్నలు ఒక అక్క ఉండగా, ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు రాజాపేట ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం సాగించి సర్వేల్ కు ఎంపికై తర్వాత చదవులు కొనసాగించాడు. డా. అంకతి రాజు, ప్రముఖ శాస్త్రవేత్త, 2025 నవంబర్ 1వ తేదీ నుండి డైరెక్టర్, డీఆర్డీఎల్ గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఉస్మానియా విశ్వ విద్యాలయం, హైదరాబాద్ లోని కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ నుండి మెకానికల్ ఇంజినీరింగ్‌లో బి.ఈ., ఐఐటి ముంబయి నుండి ఏరోనాటికల్ ఇంజినీరింగ్ (ప్రొపల్షన్) లో ఎం.టెక్, అలాగే ఎన్ఐటి వరంగల్ నుండి పీహెచ్.డి పట్టాలు పొందారు. డా. ఎ. రాజు 1991 మే నెలలో బెంగళూరు లోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ (జీ. టి. ఆర్. ఈ) లో ..సైంటిస్ట్ బ్రి..గా తన వృత్తిని ప్రారంభించారు. అక్కడ ఆయన కవేరి ఇంజిన్ కోసం అక్షియల్ కంప్రెసర్‌ల రూపకల్పన అభివృద్ధిపై పనిచేశారు. అలాగే అక్షియల్ కంప్రెసర్ పరీక్షా సదుపాయాల (టెస్ట్ రిగ్స్) రూపకల్పన, వాటికి సంబంధించిన పూర్తి ఇన్‌స్ట్రుమెంటేషన్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. 2002 మార్చి నెలలో డా. ఎ. రాజు హైదరాబాద్‌లోని డీఆర్డీఎల్కు బదిలీ అయ్యారు. అక్కడ ఆయన పృథ్వి, అగ్ని, జలాంతర్గామి క్షిపణులు, పి. ఏ. డి, పీడీవీ, ఏ. ఎస్. ఎ. టి. వంటి అనేక ముఖ్యమైన ప్రాజెక్టుల కోసం ద్రవ ఇంధన ప్రొపల్షన్ వ్యవస్థల రూపకల్పన అభివృద్ధిలో పాల్గొన్నారు. అగ్ని క్షిపణుల అన్ని వేరియంట్లకు ప్రాంతీయ రక్షణ ఇంటర్‌సెప్టర్లకు సంబంధించిన రియాక్షన్ కంట్రోల్ సిస్టమ్‌లు విజయవంతంగా అభివృద్ధి చేయబడి సేవల్లోకి తీసుకొచ్చారు. ఎ. ఎస్. ఎ. టి. మిషన్లో ఉపయోగించిన డైవర్ట్ ఆల్టిట్యూడ్ కంట్రోల్ సిస్టమ్ ఉపగ్రహాన్ని విజయవంతంగా అడ్డుకునే ప్రక్రియలో కీలక పాత్ర పోషించింది. 2013 సంవత్సరంలో డా. ఎ. రాజు ఎస్. ఎఫ్. డి. ఆర్. (సాలిడ్ ఫ్యూయల్ డక్టెడ్ రామ్‌జెట్) ప్రాజెక్ట్‌కు ప్రాజెక్ట్ డైరెక్టర్గా బాధ్యతలు చేపట్టారు. ఆయన నాయకత్వంలో అత్యాధునిక సాలిడ్ ఫ్యూయల్ డక్టెడ్ రామ్‌జెట్ ప్రొపల్షన్ వ్యవస్థతో కూడిన దీర్ఘ పరిధి గల గగన-గగన క్షిపణి రూపకల్పన చేయబడింది. ఈ క్షిపణిలో నాజిల్ లేని బూస్టర్, బోరాన్ ఆధారిత సస్టైనర్ ప్రొపల్షన్ వ్యవస్థ, త్రస్ట్ మాడ్యులేషన్ సిస్టమ్ వంటి కీలక సాంకేతికతలు ఉన్నాయి. ఈ ప్రొపల్షన్ వ్యవస్థ పనితీరును బలాసోర్‌లోని ఐ. టి. ఆర్. నుండి నిర్వహించిన ఐదు విమాన పరీక్షల ద్వారా విజయవంతంగా మదింపు చేశారు. ఈ క్షిపణి భారతవాయుసేన సామర్థ్యాన్ని పెంపొందించడంలో అత్యంత కీలక పాత్ర పోషించనుంది. 2022 జూలై 1వ తేదీన డా. ఎ. రాజు డైరెక్టర్, ఎ. ఆర్. డి. ఈ.గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన పదవీకాలంలో అడ్మిన్ 1 వార్‌హెడ్‌తో కూడిన మెరుగుపరచిన రాకెట్ వ్యవస్థ, గైడెడ్ పినాకా, అడ్వాన్స్‌డ్ టోవ్డ్ ఆర్టిలరీ గన్ సిస్టమ్, విస్తృత పరిధి గల యాంటీ సబ్‌మరైన్ రాకెట్ (ఈ ఆర్ ఎ ఎస్ ఆర్ ), 500 కిలోగ్రాముల పీ.ఎఫ్ బాంబ్, 125 మిల్లీమీటర్ ప్రాక్టీస్ అమ్యునిషన్ (ఎఫ్. ఎస్. ఎ. పి. డి. ఎస్), 9 మిల్లీమీటర్ మెషిన్ పిస్టల్, సి. క్యూ. బి. కార్బైన్, ఉగ్రామ్ అసాల్ట్ రైఫిల్, 40 మిల్లీమీటర్ హెచ్. ఈ. ఎ. పి గ్రెనేడ్ వంటి అనేక ఆయుధ వ్యవస్థలు విజయవంతంగా సేవల్లోకి తీసుకు రాబడ్డాయి. డా. ఎ. రాజు ..2011 సంవత్సరం లో డి ఆర్. డి. ఓ అగ్ని ఎక్సలెన్స్ అవార్డు (స్వయం సమృద్ధి)..ను, 2015 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఉత్తమ శాస్త్రవేత్త అవార్డును పొందారు. వీటితో పాటు ఆయనకు మరెన్నో ప్రతిష్టాత్మక పురస్కారాలు లభించాయి.. దేశంలోనే రాజపేటను ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన డాక్టర్ అంకతి రాజుకు ఈనెల 30వ తేదీ శుక్రవారం తాను చదివిన రాజపేట ఉన్నత పాఠశాల మైదానంలో రాజాపేట గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రత్యేక అభినందన సమావేశం, ఘనంగా సత్కరించనున్నట్లు ఈ కార్యక్రమానికి ఎంపీ ఇచ్చి చామల, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య లతోపాటు పలువురు హాజరవుతున్నట్లు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచి కోయ మధు పాలకవర్గ సభ్యులు కోరారు.

# మండలంలో పులి సంచారం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**తుర్కపల్లి ,జనవరి 28 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండలంలో పులి సంచారం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డి.ఎస్.పి శ్రీనివాస్ నాయుడు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి ,ఇబ్రహీంపూర్, దయ్యం బండ తండా గ్రామాల్లో సర్పంచ్ ,వార్డు సభ్యులు, రైతులతో కలిసి గ్రామంలో ఇటీవల సంచరిస్తూ పశువులపై దాడి చేసి చంపుతున్న పులికి సంబంధించి, దాడి చేసిన ప్రదేశంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి మండలంలో పులి సంచారం ఉన్నదని, ప్రజా భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు .ఆ పులి దురదృష్టవశాత్తు మహారాష్ట్రలోని తప్పేశ్వర్ అడవి నుండి తప్పించుకుందని గత పది రోజులుగా తుర్కపల్లి ,రాజాపేట యాదగిరిగుట్ట, మండల ప్రాంతాల్లో సంచరిస్తుందని అన్నారు. అటవీశాఖ అధికారులు బోనులను, ఏరలను, డ్రోన్లను ,ఇతర సాంకేతిక పద్ధతులను ఉపయోగించి పులిని తిరిగి రిజర్వ్ ఫారెస్ట్ లోకి పంపడానికి నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. పులి ఏ మనుషులనైనా దాడి చేయదని, కేవలం పశువుల పైన మాత్రమే దాడి చేస్తుందని అన్నారు. కావున పశువుల మేపు వారు రైతులు కొంచెం అప్రమత్తంగా ఉండాలని ,రాత్రి వేళలో బయటకు వెళ్ళరాదని అన్నారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 పులుల సంరక్షణ నిబంధనల ప్రకారం ఏ వ్యక్తికి పులికి హాని చేసే హక్కు లేదని ఆయన వివరించారు. పులి జాతీయ జంతువు కాబట్టి దానికి ఏ విధమైన హానె కలిగించిన ,అది జాతీయ స్థాయిలో తీవ్రమైన నేరం అవుతుందని ,అందుకు బాధ్యులైన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు రక్షితంగా మండల ప్రాంతం నుండి వెళ్లిపోయే వరకు గ్రామస్తులు రైతులందరూ ఓపికగా ఉండాలని భయాందోళనలకు గురి కావద్దని, అధికారులకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట రూరల్ సీఐ మాదాసు శంకర్ గౌడ్, తుర్కపల్లి ఎస్సై మహమ్మద్ తాకియోద్దీన్ ,డి ఎఫ్ ఆర్ ఓ రమేష్ నాయక్ ,ఇతర అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు

# మండల ప్రజలు భయబ్రాంతులకు గురి కావొద్దు



**తుర్కపల్లి, జనవరి 26 ప్రభాత వార్త** మండల ప్రజలు భయబ్రాంతులకు గురి కావద్దని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ నాయక్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామ అడవి ప్రాంతంలో ఫారెస్ట్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులిని పట్టుకోవడానికి రిజర్వు ఫారెస్ట్ లో పులి బోనులో చిక్కేందుకు మేకను ఎరగా పెట్టినట్లు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి సమయాల్లో గ్రామం వదిలి బయటకు రావద్దని సూచించారు. పులి చిక్కేంతవరకు బావుల వద్ద ఉన్న మూగ జీవులను తమ ఇంటి వద్దకు తీసుకుని తీసుకొని వెళ్లాలని అన్నారు. గ్రామాల్లో రాత్రి సమయాల్లో చాటింపులు వేయించాలని ,ఎలాంటి పులి ఆనవాళ్లు కనిపించిన వెంటనే ఫారెస్ట్ అధికారులకు ,పోలీసులకు సమాచారం అందజేయాలని కోరారు. అతి త్వరలో పులిని పట్టే ప్రయత్నంలో ప్రత్యేక టీములు వచ్చినట్లు తెలిపారు. అందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు




# వనంలో నుంచి జనంలోకి సారలమ్మ.. నేడు సమ్మక్క గద్దెపైకి రాక....

**రాజాపేట జనవరి 28 ప్రభాతవార్త**





రాజాపేట మండలం చిన్న మేడారం జాతర రెండో రోజు బుధవారం సారలమ్మ సాంప్రదాయంగా వనంలో నుంచి జనంలోకి వచ్చింది. డబ్బు చప్పుల మధ్య, శివశక్తుల పూనకాలతో అమ్మవారిని గద్దెపైకి తీసుకొచ్చారు. సమ్మక్క కూతురైన సారాలమ్మను కుర్రారం శివారులోని ఏదుల గుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అత్యంత భక్తిశ్రద్ధలతో గద్దెనెక్కింది. సారలమ్మను డప్పు చప్పుల మధ్య శివశత్తుల పూనకాలతో గద్దెపై ఆసీనులైంది. భక్తులు వనదేవతలకు పసుపు కుంకుమ, గాజులు, వడిబియాలు బంగారం సమర్పించుకొని చల్లంగా దీవించాలనే తల్లులను వేడుకున్నారు. జాతరలో ఇలాంటి అవాంఛనీయక సంఘటనలు చోటుచేసుకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న మేడారం ప్రాంగణం ప్రత్యేక దుకాణాలు భక్తుల సందడితో నెలకొంది. యాదాద్రి చల్లూరు మేడారం జాతరలో సారాలమ్మ సాంప్రదాయంగా గద్దెపైకి వచ్చింది. సర్పంచి బీమగాని రూప బాల నరసయ్య, ఉపసర్పంచి బొంత సుధాకర్ వార్డు సభ్యులు నిర్వాహకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఆలేరు, జనవరి 28 ప్రభాతవార్త:** ఆలేరు మున్సిపాలిటీలోని నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ హనుమంతరావు బుధవారం పరిశీలించారు. యాదాద్రి భువనగిరి జిల్లా రెండవ మున్సిపల్ సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని ఆలేరు మునిసిపాలిటీలో మొదటి రోజు ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియను పరిశీలించి ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ ను సందర్శించి అక్కడి ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. నామినేషన్ పత్రాలు తీసుకెళ్లే ప్రతి అభ్యర్థి వివరాలను ఎంతమంది ఎన్ని పత్రాలు తీసుకెళ్తున్నారని ఏ వార్డు కోసం తీసుకెళ్తున్నారనే సమాచారాన్ని తప్పనిసరిగా రిజిస్టర్లో నమోదు చేయాలని ఆదేశించారు. రిటర్నింగ్ అధికారులు నామినేషన్ పత్రాలు స్వీకరించే సమయంలో అన్ని అనుబంధ పత్రాలను పూర్తిగా పరిశీలించి మాత్రమే తీసుకోవాలని అన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం పారదర్శకంగా క్రమబద్ధంగా నామినేషన్ల స్వీకరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియ మొత్తం ఎన్నికల నిబంధనకు అనుగుణంగా కొనసాగాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ కృష్ణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఓ లు తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, దూడల వెంకటేష్, మేనేజర్ జగన్, ఆర్ ఐ పూర్ణ చందర్, భద్రయ్య, జి పి ఓ శ్రీనివాస్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నియమావళి పటిష్టంగా అమలు చేస్తాం

**.ఎస్పి నరసింహ ఐపిఎస్.సూర్యాపేట, జనవరి27, ప్రభాతవార్త:**

పట్టణంలో మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలు పరిశీలించిన.144 సెక్షన్ అమలులో ఉన్నది, నామినేషన్ కేంద్రాల వద్ద పౌరులు గుంపులగా చేరవద్దు.మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఈరోజు సూర్యాపేట పట్టణ మున్సిపాలిటీ భవణంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల కేంద్రాల వద్ద అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియను ఎస్పి నరసింహ ,పరిశీలించి బందోబస్తు పర్యవేక్షణ చేసినారు. నామినేషన్ కేంద్రాలు పూర్తి సీసీ కెమెరాల నిఘాలో ఉన్నాయి అన్నారు. ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తాం, పోలీస్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నిరంతరంగా తనిఖీలు నిర్వహిస్తాం, ఎలాంటి ప్రలోభాలకు లేకుండా ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేలా భద్రత కల్పిస్తాం. పోలింగ్ కేంద్రాల వద్ద నిభందనలు అమలు చేస్తున్నాం, 100 మీటర్ల పరిధిలో బారికేడింగ్ ఏర్పాటు చేశాము, పోలింగ్ కేంద్రాల పరిధిలో గుంపులుగా చేరవద్దు, 144 సెక్షన్ అమలులో ఉన్నది, ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 2 చెక్ పోస్ట్ లు, తనిఖీ టీమ్స్ ఉంటాయి, రూ.50 వేలకు మించి తీసుకువెళ్ళవద్దు అని కోరారు.



ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులను ముందస్తుగా రూ.5 లక్షల వరకు బైండోవర్ చేస్తున్నాము, బైండోవర్ నిభందనలు ఉల్లంఘిస్తే పూచీ నగదును రూ.5 లక్షలు జరిమానా కట్టిస్తాం అన్నారు.ఎస్పి గా వెంట స్థానిక ఆర్డీవో వేణుమాధవ్, డిఎస్పీ ప్రసన్న కుమార్, ఎమ్మార్వో కృష్ణయ్య, ఇన్స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, మున్సిపల్ కమీషనర్ హనుమంత రెడ్డి, పోలింగ్ నామినేషన్ పరిశీలన అధికారులు ఉన్నారు.

## మున్సిపల్ సాధారణ రెండవ ఎన్నికలలో మొదటిరోజు రెండు నామినేషన్లు

**తిరుమలగిరి జనవరి 28 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా తిరుమలగిరి మున్సిపాలిటీ లోని 15 వార్డులకు గాను మొదటి రోజు 9 నామినేషన్లు దాఖలు అయ్యాయని మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు తెలిపారు నామినేషన్లు ఇండిపెండెంట్ ఒకటి. బిఆర్ఎస్ ఒకటి బిజెపి నాలుగు కాంగ్రెస్ మూడు చొప్పున నామినేషన్లు దాఖలు అయ్యాయి మొత్తం సమయం ముగిసేటప్పటికీ తొమ్మిది నామినేషన్లు మొదటి రోజు వచ్చాయని తెలిపారు. ఎన్నికలలో నిలబడే అభ్యర్థులకు ఇక్కడే హెల్ప్ డెస్క్ నిర్వహిస్తున్నామని ఏమన్నా అభ్యంతరాలు ఉంటే హెల్ప్ తీసుకుంటారా సలహా సూచనలు తీసుకోవచ్చునని ఆయన చెప్పారు అభ్యర్థులు నామినేషన్లను ఎలాంటి తప్పులు లేకుండా ఒకటికి రెండుసార్లు



సరిచూసుకొని నా మనసు దాఖలు చేయాలని ఆయన సూచించారు నామినేషన్లు వేసే సమయంలో అభ్యర్థితో పాటు ఇద్దరికి మాత్రమే అనుమతి ఉంటుందని గుంపులు గుంపులుగా నామినేషన్ హాల్ లోకి రావద్దని సూచించారు ఏదైనా అభ్యంతరాలు ఏమైనా సమస్యలు ఉంటే తమతో చెప్పుకోవచ్చునని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలను, శాంతియుతగా,నిర్వహించేందుకు జోనల్ అధికారులు కీలక పాత్ర పోషించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

**సూర్యాపేట, జనవరి28, ప్రభాతవార్త:**

సమీకృత జిల్లా కార్యాలయాల,సముదాయంలోని సమావేశం మందిరంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బుధవారం ఏర్పాటుచేసిన జోనల్ అధికారులు,ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి ,వి ఎస్ టి, వ్యయ పరిశీలికుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ప్రతి జోన్ పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లపై జోనల్ అధికారులు నేరుగా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల స్థితిగతులు, సిబ్బంది నియామకం, ఓటర్లకు అవసరమైన మోలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి ఉల్లంఘనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమస్యాత్మక ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకుని శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత జోనల్ అధికారులపై ఉందన్నారు.అనుమానాస్పద లావాదేవీలపై నిఘా ఉంచి, అవసరమైతే తక్షణ ఎస్ ఎస్ టి బృందాలు,నగదు, మద్యం, బహుమతులు, ఇతర ప్రలోభక వస్తువుల అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకోవాలని అన్నారు.చెక్‌పోస్టుల వద్ద



నిరంతర తనిఖీలు నిర్వహించాలనిఎఫ్‌ఎస్‌టి బృందాలు క్షేత్రస్థాయిలో చురుకుగా తిరుగుతూ ఫిర్యాదులపై తక్షణమే నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ కే,సీతారామారావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో,ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, పెళ్లిళ్లకు సంబందించి ఆస్పత్రికి వెళ్లే వారి విషయంలో ఉదాసీనతతో వ్యవహరించాలని,నగదు, మద్యం పట్టుబడితే వీడియోగ్రఫీ ద్వారా చిత్రీకరించాలన్నారు . ఈ శిక్షణ కార్యక్రమానికి ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి, వ్యయ పరిశీలకుల నోడల్ అధికారి ప్రవీణ్ కుమార్, మాస్టర్ ట్రైనర్ రమేష్, జోనల్ అధికారులు,ఎఫ్ ఎస్ టి, వ్యయ పరిశీలకులు హాజరయ్యారు.

## గ్రామాల్లో ప్రజలకు నిరంతరం సురక్షితత్రాగునీరు,అందించడమే లక్ష్యం

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ .**

**సూర్యాపేట, జనవరి 28, ప్రభాతవార్త:**

కలెక్టర్ కార్యాలయం నుండి పంచాయతీరాజ్,ఆర్ డబ్ల్యూ ఎస్,మిషన్ భగీరథ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు ఫిబ్రవరి 1 నుండి 20 వరకు జరిగే స్పెషల్ డ్రైవ్ లో ఆర్ డబ్ల్యూ ఎస్,మిషన్ భగీరథ,పంచాయతీరాజ్ అధికారులు సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో సమస్య లను గుర్తించి నివేదిక సమర్పించాలని సూచించారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గ్రామాల వారీగా బోర్లు, హ్యాండ్‌పంపులు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, పైప్‌లైన్లు పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు.పనిచేయని మోటార్లు, లీకేజీలు, బ్రేక్‌డౌన్లను వెంటనే గుర్తించి తక్షణమే మరమ్మతులు చేయాలని చెప్పారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు,జడ్పీ సీఈవో శిరీష, మిషన్ భగీరథ ఈ ఈ అరుణాకర్ రెడ్డి,ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారి శ్రీనివాసరెడ్డి, ఎంపిడిఓ లు,డి ఈ లు, ఏ ఈ లు ,ఎం పి ఓ లు తదితరులు హాజరయ్యారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం నిర్వీర్యం చేయాలని కుట్ర చేస్తుంది

**తుంగతుర్తి. జనవరి 28. ప్రభాతవా**

కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తుందని డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని సింగారం తండా గ్రామపంచాయతీ లో నర్సరీ పనులను ప్రారంభించి మాట్లాడుతూ గ్రామాలలో ఎంతో మందికి ఉపాధి కలుగుతున్న ఉపాధి హామీ పథకాన్ని మాత్మ గాంధీ పేరు మార్చాలని కేంద్ర ప్రభుత్వం చూడడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఉపాధి హామీకి మహాత్మా గాంధీ పేరును తొలగించకూడదని అన్నారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ డైరెక్టర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసం వెంకన్న,సర్పంచ్ సోలిపురం అశ్విని కన్నారెడ్డి, మాజీ ఎంపీటీసీ సోమ్లా నాయక్, రామడుగు నవీన్ చారి, నాయకులు దయ్యాల వెంకటనారాయణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







## 14వ వార్డులో నామినేషన్ దాఖలు చేసిన కృష్ణారెడ్డి

**తిరుమలగిరి జనవరి 28 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా బుధవారం నాడు 14వ వార్డు అభ్యర్థిగా దుంపల కృష్ణారెడ్డి నామినేషన్లను దాఖలు చేశారు 14వ వార్డు జనరల్ కు కేటాయించడంతో జనరల్ స్థానంలో 14వ వార్డు బరిలో దుంపల కృష్ణారెడ్డి పోటీలో ఉన్నందున నామినేషన్ల అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాకు టికెట్ ఇచ్చి 14 వ వార్డు అభ్యర్థిగా పోటీలో నిలబడే అవకాశం కల్పించిందని 14వ వార్డు సభ్యులు నన్ను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు నన్ను గెలిపిస్తే 14వ వార్డులో ఎలాంటి సమస్యలు లేకుండా చేస్తానని ప్రజలకు అందుబాటులో ఉండి ఏ ఆపద వచ్చినా నేను ముందుంటానని ఆయన చెప్పారు ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన ఆర్డిఓ

**తిరుమలగిరి జనవరి 28 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికల ప్రక్రియను బుధవారం నాడు సూర్యాపేట ఆర్డిఓ వేణు మాధవరావు పరిశీలించారు తిరుమలగిరి మున్సిపాలిటీలో ఉన్న 15 వార్డులలో అభ్యర్థులు నామినేషన్ల ప్రక్రియను ఎలాంటి అవాంతరాలు లేకుండా సహజవుగా జరిగేలా సహకరించాలని ఆయన అన్నారు ఎన్నికల సమయంలో నామినేషన్ తీసే వారికి హెల్ప్ డెక్స్ ద్వారా సలహాలు సూచనలు తీసుకోవాలన్నారు హెల్ప్ డెస్క్ వారు మీకు ఎలాంటి సాయం చేస్తారని ఆయన చెప్పారు ఆయన వెంట తాసిల్దార్ హరిప్రసాద్ మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు ఎన్నికల ట్రైనర్ అశోక్ రెడ్డి సైదులు సత్తిరెడ్డి వెంకటేశ్వర్లు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సబ్ సెంటర్ కు తాళం ఇబ్బందుల లోఆరోగ్య సిబ్బంది

**తుంగతుర్తి. జనవరి 28. ప్రభాతవామ్తండల**



కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గల ఆరోగ్య ఉప కేంద్రం ఇంటి అద్దె నెలకు 2000 చొప్పున గత రెండు సంవత్సరాల నుంచి సుమారు 48 వేల రూపాయలు చెల్లించకపోవడంతో సబ్ సెంటర్ కు యజమాని తాళం వేసిన సంఘటన ఆలస్యంగా బుధవారం వెలుగు చూసింది. సబ్ సెంటర్ ఆరోగ్య సిబ్బంది మాట్లాడుతూ తుంగతుర్తి ఎస్సీ కాలనీలో సబ్ సెంటర్ ప్రారంభించినప్పుడు సంబంధిత స్థానిక డాక్టర్లు రెంటు చెల్లిద్దామని చెప్పి, రెండు సంవత్సరాలు గడిచిన నేటి వరకు ఎటువంటి రెంటు ఇవ్వకపోవడంతో ,సంబంధిత యజమాని గడిచిన వారం రోజులుగా తాళం వేసినట్లు తెలిపారు. అందులో పని చేసిన సిబ్బందికి 8 నెలలు గడిచిన, పూర్తిస్థాయిలో జీతభత్యాలు రాకపోవడం గమనార్వం. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు పెద్ద మనసుతో గ్రహించి నూతన సబ్ సెంటర్ ఏర్పాటు కు కృషి చేయాలని వారు కోరారు. సబ్ సెంటర్ ఇంటి అద్దె డబ్బులను జిల్లా డిఎంహెచ్వో, జిల్లా కలెక్టర్ పరిశీలన చేయాలని, ప్రజలు కోరుతున్నారు.

## మున్సిపల్ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

**చౌటుప్పల్ మున్సిపాలిటీలో మొదటిరోజు 6 నామినేషన్లు దాఖలు కాంగ్రెస్ నుంచి 4, బిఆర్ఎస్ నుంచి 2 నామినేషన్లు దాఖలు**

**చౌటుప్పల్, జనవరి 28 ప్రభాతవార్త**

రెండవ మున్సిపల్ సాధారణ ఎన్నికలు 2026లో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. చౌటుప్పల్ మున్సిపాలిటీలో 20 వార్డులు ఉండగా ఆరు వార్డులకు వివిధ పార్టీల కు చెందిన అభ్యర్థులు ఒక్కొక్క నామినేషన్ ను దాఖలు చేశారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం మొదటి రోజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల నుంచి నాలుగు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల నుంచి రెండు నామినేషన్లు స్వీకరించినట్లుగా ఎన్నికల అధికారులు వెల్లడించారు. మొదటి రోజు కాంగ్రెస్ పార్టీ తరపున 2వ వార్డుకు సుర్వి మంజుల నరసింహా గౌడ్, 9వ వార్డుకు మొగ్గుదాల పావని రమేష్ గౌడ్, 14వ ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్, 16వ వార్డుకు వెన్ రెడ్డి సంధ్య రాజు లు ఒక్కొక్క నామినేషన్ ను దాఖలు చేయగా బీఆర్ఎస్ పార్టీ తరపున 5వ వార్డుకు కొయ్యడ శేఖర్ గౌడ్,13వ



వార్డుకు తొర్పునూరి శోభ నరసింహ గౌడ్ లు తమ నామినేషన్లను దాఖలు చేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల ద్వారా అధికారులు ఈ నామినేషన్లను స్వీకరించారు. నామినేషన్ల దాఖలుకు చివరి గడువు ఈ నెల 30 వరకు ఉన్నందున, రాబోయే రెండు రోజుల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఎం పార్టీలకు చెందిన ఆశావాహులు పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రక్రియ అంతా ప్రశాంతంగా, నిబంధనలకు అనుగుణంగా కొనసాగుతోందని అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ, చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామిరెడ్డి, మండల తహసీల్దార్ వీరాబాయి లు తెలిపారు.

## మలకపేట యశోద ఆసుపత్రి వైద్య బృందం విజయం

**సూర్యాపేట టౌన్, జనవరి 28, ప్రభాతవార్త:**

ఆహారం మింగలేని అరుదైన వ్యాధి అయిన అకాలేసియా కార్డియాతో బాధపడుతున్న సూర్యాపేట జిల్లా తిరుమలగిరికి చెందిన 63 ఏళ్ల మహిళకు మలకపేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు అత్యాధునిక వైద్య విధానంతో ఆపరేషన్ లేకుండా విజయవంతంగా చికిత్స అందించినట్లు మలకపేట యశోద ఆసుపత్రి మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రలాజిస్టు డాక్టర్ ఎన్, కిషన్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ చిదుర శ్రీనివాస్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం రోడ్డు భాస్కర ఇన్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఆహారం మింగడంలో తీవ్ర ఇబ్బందులు, ఛాతీలో నొప్పి బరువు తగ్గడం వంటి సమస్యలతో బాధపడుతున్న ఆమె ఆసుపత్రిలో చేరారని తెలిపారు. వైద్య పరీక్షలు ప్రత్యేక ఎండోస్కోపిక్ మూల్యాంకనంలో రోగికి టైప్-I అకలాసియా కార్డియాగా నిర్ధారణ కావడంతో మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రలాజిస్టు వైద్యులు డాక్టర్ ఎన్.కిషన్ పర్యవేక్షణలో ఆధునిక



పి.ఒ.ఇ.ఎమ్ (పర్ ఓరల్ ఎండోస్కోపిక్ మయోటోమీ) అనే అత్యాధునిక ఎండోస్కోపిక్ చికిత్స ను విజయవంతంగా నిర్వహించారు. ఈ విధానం ద్వారా శస్త్రచికిత్స లేకుండానే అన్నవాహిక కండరాల ఒత్తిడిని తగ్గించి, ఆహారం సజావుగా లోపలికి వెళ్లేలా చేసినట్లు చెప్పారు. చికిత్స అనంతరం రోగి ఆహారం మింగగలగడం పూర్తిగా మెరుగుపడిందని వైద్యులు తెలిపారు. ఎలాంటి సంక్లిష్టతలు లేకుండా చికిత్స పూర్తయ్యిందని, రోగి ఆరోగ్యం వేగంగా కోలుకుందని పేర్కొన్నారు. యశోదా హాస్పిటల్లో ఉన్న అత్యాధునిక ఎండోస్కోపిక్ సదుపాయాలు, అనుభవజ్ఞులైన గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్య బృందం సమగ్ర వైద్య నిర్వహణ వల్లే ఈ క్లిష్టమైన చికిత్స విజయవంతమైందని ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది.

## 25 వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా ఆకుల కవిత లవకుశ నామినేషన్ దాఖలు

**సూర్యాపేట టౌన్, జనవరి 28, ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మొదటి రోజు సూర్యాపేట మున్సిపాలిటీ 25 వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ ఎస్ జిల్లా నాయకులు ఆకుల కవిత లవకుశ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సూర్యాపేట పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందని, ఈ పర్యాయం కూడా మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని బిఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 25 వార్డు నుంచి తమను అత్యధిక మెజార్టీతో అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు సూర్యాపేట మత్స్య సహకార సంఘం డైరెక్టర్ మోర జానకి రాములు తదితరులు ఉన్నారు

## ఖానాపురంలో తాగునీటి పైప్ లైనుకు మరమ్మతులు

**అనంతగిరి జనవరి 28 ప్రభాత వార్త:**



రాబోయే వేసవి దృష్ట్యా గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ కంటు లాజర్ తెలిపారు. 3వ వార్డులో నీటి సరఫరాకు ఆటంకం కలుగుతుండటంతో స్వయంగా పర్యవేక్షి ంచి పైపులైన్లకు మరమ్మతులు చేయించారు. నూతన పైపులైన్ల ఏర్పాటుతో పాటు అవసరమైన చోట కొత్త బోర్లు వేయిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామస్తులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గ్రామంలో ఉన్న సమస్యలను ఒక్కొకటిగా పరిష్కరించేందుకు పాలకవర్గంతో కలిసి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గింజుపల్లి జగన్

## మున్సిపాలిటీ ఎన్నికల్లో టిఆర్పీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలి టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్

**సూర్యాపేట టౌన్, జనవరి 28, ప్రభాతవార్త:**



మున్సిపాలిటీ ఎన్నికల్లో టిఆర్పీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపి ంచాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా టిఆర్ పి జిల్లా కార్యాలయం నందు బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అగ్రకులాల పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్లు బడుగు, బలహీన వర్గాలను ఎప్పటికప్పుడు మోసం చేస్తూ వస్తున్నాయని తీవ్రంగా దుయ్యబట్టారు. మున్సిపల్ చైర్మన్ పదవిపై అన్ని వర్గాలకు ఆశ చూపి చివరికి అన్యాయం చేయడం సూర్యాపేట ప్రజలు ప్రతిసారీ చూస్తూనే ఉన్నామని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాల అభివృద్ధి కోసం ఈ పార్టీలు ప్రభుత్వాలు ఇప్పటివరకు ఏమీ చేయలేదని, చేయకుండా ఎప్పుడూ మోసమే చేస్తున్నాయని ఆరోపించారు. ఈసారి సూర్యాపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలందరూ తెలంగాణ రాజ్యాధికార పార్టీకి చెందిన అభ్యర్థులకు కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లం కొండ నీరజ గౌడ్ , జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, జిల్లా మైనార్టీ ప్రెసిడెంట్ చాంద్ పాషా, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొన్నె మంజుల గౌడ్, కార్యదర్శి నారాయణదాసు కవిత, మహిళా ఉపాధ్యక్షురాలు కవిత, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు,కార్యదర్శి ఏశబోయిన మల్లేష్, సూర్యాపేట మండల అధ్యక్షుడు లింగస్వామి పెన్ పహాడ్ మండల అధ్యక్షులు ఆవుల అంజయ్య యాదవ్, ఆత్మకూరు మండల అధ్యక్షులు బొల్లె సైదులు, బొమ్మ గాని సైదులు గౌడ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ యెగ్గడి మురళి, రంగయ్య, కుంభం వెంకన్న, దేశబోయిన మల్లేష్, 4వ వార్డ్ టీఆర్పీ సభ్యులు మొండే గోపి, నేలవర్ల మధు ప్రజాపతి, మామిడి ఉపేందర్, కడియం వంశీ, దీవమాల, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ వార్త



## అర్వపల్లి కస్తూర్బలో స్వపరిపాలన సందడి



**జాజిరెడ్డిగూడెం, జనవరి 28 (ప్రభాతవార్త):**

అర్వపల్లి కస్తూర్బ విశ్వవిద్యాలయంలో బుధవారం స్వపరిపాలన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి మరియు ఇంటర్ విద్యార్థినులు ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా, జిల్లా కలెక్టర్గా, జిల్లా విద్యాశాఖాధికారిగా, జీసీడీఓగా, ఎంపీపీగా, జడ్పీటీసీగా, తహసీల్దార్గా, ఎంపీడీఓగా, ఏపీపీ చైర్మన్గా తదితర పాత్రల్లో పాల్గొని తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పరిపాలనా విధానాలపై అవగాహన పెరిగిందని ఉపాధ్యాయులు పేర్కొనగా, విద్యార్థినుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, బాధ్యతాభావం పెరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ నాగరాణి, సీఆర్టీలు, పీజీటీలతో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్య సేవలను అందించి గుర్తింపు పొందాలి



**సూర్యాపేట టౌన్, జనవరి 28, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వేద స్కిన్ అండ్ ఆర్థో హాస్పటల్ ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి వైద్యం కోసం వివిధ ప్రాంతాల నుండి వచ్చే వారికి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలను అందించి గుర్తింపు పొందాలని అన్నారు. హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లకుండా సూర్యాపేటలోని అన్ని రకాల వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు. మెడికల్ హబ్ గా సూర్యాపేట మారిందన్నారు. అనంతరం శ్రీ వేద హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ చిర్ర మహేష్ మాట్లాడుతూ తమ హాస్పిటల్ నందు స్కిన్, ఆర్థో విభాగాలకు సంబంధించి వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు తమ హాస్పిటల్ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగార్జున, డాక్టర్ స్వరూప్ తేజ్, బిక్షపతి, వెంకటరెడ్డి, పరమేష్, స్వాతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కందిబండలో వైభవంగా బ్రహ్మోత్సవములు ఆరంభం

**మేళ్ళచెరువు జనవరి 28 ప్రభాతవార్త:**



మండలములోని కందిబండ గ్రామములో వేంచేసియున్న శ్రీభూనీళ సమేత చెన్నకేశవస్వామి వారి ఆలయములో బుధవారం వార్షిక కళ్యాణ మహోత్సవముల బ్రహ్మోత్సవములు అంగరంగ వైభవంగా ఆరంభ మయ్యాయి. విశ్వక్సేనా ఆరాధన, పున్యాహవచనము, కంకణధారణ, పంచామృత అభిషేకములు, కుంకుమార్చనలు, దైవనామస్మరణ, భజనలు, విశేష అర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ గాయం త్రివేణిగోపిరెడ్డి, ఆలయ చైర్మన్ భూదాటి వెంకటరెడ్డి, రామ నర్సమ్మ, వేధ పండితులు, బొర్రా వాసుదేవాచార్యులు, గోపాల చార్యులు, తిరునగరు శ్రీనివాసాచార్యులు, లక్ష్మీనర్సింహాచార్యులు, కేశవా చార్యులు, ధర్మకర్తలు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, తంగెళ్ళపల్లి నాగలక్ష్మి వెంకటాచారి, దేశబోయిన లక్ష్మినారాయణ, ముళ్ళగిరి గోపి, బ్రహ్మోత్సవ తిరునాళ్ళ జాతర కమిటీల సభ్యులు, గ్రామపెద్దలు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భద్రతా నియమాళను పాటించాలి

### రోడ్డు ప్రమాదాలను నివారించాలి



**మేళ్ళచెరువు జనవరి 28 ప్రభాతవార్త:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన రోడ్డు భద్రతా మాసోత్సవాల సదస్సులో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ మహ్మద్ జిలాని, శ్రీనివాసచౌదరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రతిరోజు శ్రద్ధగా రోడ్డుభద్రతా నియమాలను నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని రోడ్డు ప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారించాలని కోరారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మత్తు పధార్థాలు స్వీకరించి వాహనాలు తోలవద్దని అతివేగం మంచిదికాదని రాత్రివేళలో పశువులవల్ల పలు జాగ్రత్తలతో వాహనము నడపాలని 18 సం.లు నిండిన ప్రతిఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాత ద్విచక్ర వాహనము నడపాలని విద్యార్థులంతా తమ తమ తల్లిదండ్రులకు రోడ్డు భద్రతా నియమాలను వివరించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి, పొనగండ్ల నారపరెడ్డి, కొండా ఉపేంధర్, సత్యనారాయణప్రసాద్, శ్రీమన్నారాయణ, సునీత, శాంతి, శైలజ, రమాదేవి, శ్రీవాణి, పద్మ, నర్సింహారావు, మోహన్లాల్, రశీదు, రాజశేఖర్, శ్రీనివాసరావు, రమేశ్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారులకు సన్మానం

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 28, ప్రభాత వార్త:**



సూర్యాపేట జిల్లా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ తహసీల్దారుగా ప్రశంస అవార్డు పొందిన తహసిల్దార్ బండ కవిత, ఉత్తమ సర్వేయర్ గా ప్రశంస అవార్డు పొందిన మంజుల కి బుధవారం తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది శాలువా పూలమా లతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తాసిల్దార్ కే నాగేందర్, ఆర్ ఐ ఎండి షరీఫ్, ఎం శ్రీనివా స్, నాగమ్మ విజయలక్ష్మి వీర బాబు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ముగిసిన ఎన్ ఎస్ ఎస్ శిబిరం

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 28, ప్రభాతవార్త :**



హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని మాధవ రాయుని గూడెం, మండలంలోని మర్రి గూడెంలలో ప్రభుత్వ డిగ్రీ కళా శాల ఎన్ ఎస్ ఎస్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శీతాకాలం ప్రత్యేక శిబిరం బుధ వారం ముగిసింది. ఈ సందర్భం గా ప్రిన్సిపల్ బి. శ్రీనివాస్ వాలం టీర్లను ఉద్దేశించి మాట్లాడారు. అభ్యుదయ సమాజ నిర్మాణం లో విద్యార్థుల పాత్ర చాలా గొప్పదని గత వారం రోజులుగా విద్యార్థులు నిర్వహించిన క్యాంపు లో భాగంగా ప్రజలకు ఓటు హక్కు వినియోగం, ఎయి డ్స్ అవగాహన, పచ్చ దనం పరిశుభ్రత మొదలైన విషయా ల మీద గ్రామీణ ప్రజలకు అవ గాహన కల్పించడం జరిగింద న్నారు. విద్యార్థులు సామాజిక చైతన్యం అలవర్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వ హించిన క్రీడ లు, సాం స్క ృతిక పోటీలలో గెలుపొందిన వాలం టీర్లకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు బాలరాజు, నాగార్జున, హెచ్ ఎం బి. చంద్యా కళాశాల సిబ్బంది, ఎన్ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## తొలి రోజు ఒకే ఒక్క నామినేషన్

### నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు

**నేరేడుచర్ల జనవరి 28 ప్రభాతవార్త** మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నేరేడుచర్ల మున్సిపాలిటీలో తొలి రోజు బుధవారం ఒకే ఒక్క నామినేషన్ దాఖలైనట్లు మున్సిపల్ కమిషనర్ నాగరాజు బుధవారం సాయంత్రం



తెలిపారు. నేరేడుచర్ల మున్సిపాలిటీలో మొత్తం 15 వార్డులు ఉండగా ఐదవ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కి చెందిన అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నేరేడుచర్ల పట్టణ పరిధిలోని రాచకొండ సీతారామ నరసయ్య టౌన్ హాలులో నామినేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో హెల్ప్ డెస్క్ తో పాటు 15 వార్డులకు గాను మూడు వార్డులకు ఒక రీజియన్ చొప్పున 5 రీజియన్లు ఏర్పాటు చేసి 5 గురు రీజియన్ అధికారులు, 5 గురు అసిస్టెంట్ రీజియన్ అధికారులను నియమించారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ లోని 15 వార్డులలో పురుషులు 6,629 ఓటర్లు, మహిళలు 7,116 ఓటర్లు ఇతరులకు ఒక్క ఓటు ఉండగా ప్రతి వార్డుకు రెండు పోలింగ్ కేంద్రాల చొప్పున 30 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, మేనేజర్ యాకుబ్ అలీ నామినేషన్ కేంద్రాల లో ఏర్పాట్లను పర్యవేక్షించారు. హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ సురగి సైదులు, సిఐ చరమంద రాజు నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. ఎస్ఐ రవీందర్ సిబ్బందితో శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

**మఠంపల్లి. జనవరి 28 ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు .



స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా ఎన్నిక దేశినేని వెంకయ్య

**చింతలపాలెం (ప్రభాత వార్త ) జనవరి 28:**



మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా దొండపాడు గ్రామ సర్పంచ్ దేశినేని వెంకయ్య బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా ఉపాధ్యక్షు లుగా పులిచింతల ప్రాజెక్టు కాలనీ సర్పంచ్ కొల్లా భూలక్ష్మి, కృష్ణాపురం గ్రామ సర్పంచ్ షేక్ అమీరున్ బి లు, ధాన కార్యదర్శిగా కొండపల్లి సుందర్రావు వజినే పల్లి సర్పంచ్, కార్యవర్గ సభ్యులుగా కొత్తగూడెం సర్పంచ్ మాలావత్ శారద, రెబల్లె సర్పంచ్ ఐలపంగు మాధవి ఎన్నికైనట్లు తెలిపారు. నూతన అధ్యక్షుడు తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు చిలకల శ్రీనివాసరెడ్డి, నంది రెడ్డి ఇంద్రారెడ్డి లో పాల్గొన్నారు.

## పాలకవీడు మండలంలో సీఎం కప్ క్రీడల సెలక్షన్స్

**పాలకవీడు జనవరి 28, ప్రభాతవార్త**

పాలకవీడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ 2025 26 క్రీడా పోటీలకు సంబంధించి మండల స్థాయి సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు సీఎం కప్ 202526, పాలకవీడు మండల కన్వీనర్, మండల ఎంపీడీవో జి. లక్ష్మి, , సీఎం కప్ సభ్యుడు, మండల విద్యాధికారి ఈ. కాటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల, 29,న మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్, ఫుట్ బాల్ క్రీడల సెలక్షన్స్. అలాగే 31,న ఖోఖో, యోగ, అథ్లెటిక్స్ క్రీడల సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎంపికైన క్రీడాకారులు హుజూర్ నగర్ నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. గ్రామ పంచాయతీ స్థాయిలో సీఎం కప్ 2025 26 వెబ్ సైట్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులకే ఈ సెలక్షన్స్ లో పాల్గొనే అర్హత ఉంటుందని అన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చింతలపాలెం (ప్రభాతవార్త) డిసెంబర్ 28 :**

నేడు గుడిమల్కాపురం సబ్ స్టేషన్ నుండి 11 కేవి తమ్మరం ఫీడర్ మీద నెమలిపూరి వైపుగా ఉన్న లైన్లకు, అదే విదముగా ప్రాజెక్టు ఫీడర్ మీద ఉన్నటువంటి ప్రాజెక్టు సైడ్ కాలనీకి మధ్యాహ్నం 12 గంటల నుండి, సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని, చింతలపాలెం ఏఈ సైదయ్య తెలిపారు. కొత్త 11 కేవి సోలార్ లైన్ బుధవారం వేయుటకు విద్యుత్ నిలుపుదల జరుగుతుందని ప్రజలు సహకరించాలని తెలిపారు.

## ఐసిఏఆర్ ర్యాంకర్ పావనికి ఘన సన్మానం



**గరిడేపల్లి, జనవరి 28, ప్రభాతవార్త :** ఐసిఏఆర్ ఎంట్రన్స్ పరీక్షలో ఆల్ ఇండియా 88వ ర్యాంక్ సాధించిన వెలిదండ గ్రామానికి చెందిన ఎలుగూరి పావనిని బుధవారం ఘనంగా సన్మానించారు. వెలిదండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పావని ని పూలదండలతో శాలువాలతో జ్ఞాపిక ను అందజేసి అభినందనలు తెలిపారు. ఐ సి ఏ ఆర్ వంటి ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి పరీక్షలో ఈ స్థాయి ర్యాంకు సాధించడం వెలిదండ గ్రామానికి గర్వకారణమని అన్నారు. పావని సాధించిన విజయం గ్రామ విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో పావని మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారుల జేఏసీ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ చనగాని సాంబయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయుడు పోటు రామారావు, రిటైర్డ్ ఎంఈఓ ఓటు సీతారాములు, పాఠశాల హెడ్మాస్టర్ కనకయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చనగాని రామయ్య, ఐ ఎన్ టి యు సి మండల నాయకులు వల్లపు దాసు రాజు, వంగాల అంజయ్య చారి, చినగాని వెంకన్న, వీసాల నాగరాజు, ములకలపల్లి నాగరాజు, ఉపాధ్యాయుడు గోపి, ఆదూరి శ్రీను, బెల్లంకొండ రవి, చనగాని భాస్కర్, కారంగుల లక్ష్మణ్, జనగాని తిరపయ్య, చనగాని నాగరాజు, ఆధూరి భరత్, ఈసారపు నరేష్, తూముల బ్రహ్మయ్య, పలు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**ఈనెల 28 నుండి 30 వరకు నామినేషన్ల స్వీకర .. జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ అధికారికంగా వెల్లడి**

**నాగార్జున సాగర్ ప్రభాతవా జనవరి 28**

జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు,రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని 6 మున్సిపాలిటీలు,నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఈనెల 28వ తేదీ నుండి 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఆయన ప్రకటించారు. బుధవారం ఆయన నందికొండ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని,సామాగ్రి పంపిణీ మరియు రిసెప్షన్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలించి,అధికారులకు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికల పోలింగ్,13న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు,జిల్లాలో 162 వార్డులలో,475 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలను నిర్వహించనున్నట్లు చెప్పారు.ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినందున వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చింది మున్సిపాలిటీలలో అధికారులు పోస్టర్లు,బ్యానర్లు,కరపత్రాల వంటివి తొలగిస్తున్నామని తెలిపారు.మున్సిపల్ ఎన్నికలలో విధులు



నిర్వహించేందుకుగాను 2260 మంది సిబ్బంది అవసరం ఉందని, గ్రామపంచాయతీ ఎన్నికలలో విధులు నిర్వహించిన వారిని ఈ ఎన్నికలలో వినియోగించుకుంటున్నట్లు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం జిల్లాకు ఎన్నికల పరిశీలకులను నియమించిందని,గురువారం ఎన్నికల పరిశీలకులు జిల్లాకు రానున్నట్లు తెలిపారు. మునిసిపల్ ఎన్నికల సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో మొత్తం మూడు లక్షల 9 వేల 97 మంది ఓటర్లు ఉన్నారని,ఓటర్లందరూ వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకుగాను అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి,ఆర్ ఐ శ్రీనివాస రెడ్డి,మున్సిపల్ సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 30న మండలస్థాయి క్రీడా పోటీలు.

**మిర్యాలగూడ, జనవరి 28 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2025 26 కార్యక్రమంలో భాగంగా ఈ నెల 30న పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీ డీ వో శేషగిరి శర్మ బుధవారం తెలిపారు. ఉదయం 9గంటల నుండి అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, కరాటే పోటీలు మండలస్థాయిలో, యోగ చెస్ పోటీలు జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. క్రీడాకారులు ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసు భారీ బందోబస్తు.

**మిర్యాలగూడ, జనవరి 28 ప్రభాతవార్త**

ఎన్ఎస్పీ క్యాంప్ నుంచి మున్సిపల్ కార్యాలయంకు వెళ్లే రహదారి, వైష్ణవి హోటల్ నుంచి ఏరియా ఆసుపత్రికి వచ్చే రహదారి, సంతోష్నగర్ ఏరియా ఆసుపత్రి వద్ద భారీకేడ్లను ఏర్పాటు చేసి వన్ టౌన్, టుటౌన్ సీఐలు జెట్టి సోమనర్సయ్య, నాగభూషణరావుల ఆధ్వర్యంలో ఎస్ఐలు, ఏఎస్ఐలు, పోలీసు బృందాలు తనిఖీలు చేసిన తదుపరి నామినేషన్ కేంద్రాల వద్దకు అభ్యర్థులను పంపిస్తున్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 28**

బుధవారం అయన నందికొండ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని,సామాగ్రి ,పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జూనియర్ కళాశాలలో ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రానికి ఎంపిక చేసిన హాలు ను ,ఏర్పాట్లను తనిఖీ చేసి అధికారులకు, సిబ్బందికి ఓట్ల లెక్కింపు, నామినేషన్ల స్వీకరణ తదితర అంశాలపై సూ చనలు చేశారు. ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినందున వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని ,అన్ని మున్సిపాలిటీలలో అధికారులు పోస్టర్లు, బ్యానర్లు, కరపత్రాల వంటివి తొలగిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలలో విధులు నిర్వహించేందుకుగాను 2260 మంది సిబ్బంది అవసరం ఉందని, గ్రామపంచాయతీ ఎన్నికలలో విధులు నిర్వహించిన వారినిపరిశీలకులు జిల్లాకు రానున్నట్లు తెలిపారు. మునిసిపల్ ఎన్నికల సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో మొత్తం మూడు లక్షల 9 వేల 97 మంది ఓటర్లు ఉన్నారని ,ఓటర్లందరూ వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకుగాను అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, ఆర్ ఐ శ్రీనివాస రెడ్డి,ఇతర అధికారులు ఉన్నారు.

## సీతారాంపురంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

**గుండాల జనవరి 28 ప్రభాతవార్త**



: సీతారాంపురం గ్రామంలో ఏళ్లుగా కొనసాగుతున్న విద్యుత్ సరఫరా సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించే లక్ష ్యంతో చేపట్టిన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి విద్యుత్ మౌలిక వసతులు వెన్నెముక వంటివని అన్నారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న సబ్‌స్టేషన్ ద్వారా రైతులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని, దీంతో వ్యవసాయ సాగు మరింత సులభమవుతుందని తెలిపారు. అలాగే గృహ వినియోగం, వ్యాపారాలు, చిన్నతరహా పరిశ్రమలకు కూడా మెరుగైన విద్యుత్ అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించడమే లక్ష ్యంగా పనిచేస్తోందని, ఆ దిశగా ఆలేరు నియోజకవర్గంలో విద్యుత్, రహదారులు, తాగునీరు వంటి రంగాల్లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సబ్‌స్టేషన్ నిర్మాణంతో గ్రామం అభివృద్ధి బాటలో మరో ముందడుగు పడిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు ద్యాపకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ నూనె ముంతల వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ లింగాల బిక్షం,డిఇ టెక్నికల్ సుధీర్ కుమార్ , ఎడి ఈ.రవీందర్ ,ఏ ఈ లు అనిల్ కుమార్, నరసింహ, సర్పంచులు కాళీ పద్మ వెంకన్న, దేవనబోయిన ఐలయ్య, లింగాల అనిల్ కుమార్, మదూరి రంగారెడ్డి, నాయకులు కెమిడి రవికుమార్, ఇమ్మడి దశరథ ,తదితరులు పాల్గొన్నారు.

# మందకోడిగా సాగుతున్న నామినేషన్ల పర్వం

**తేలని అభ్యర్థులు**

**అయోమయంలో ఆశావాహులు**

**రేపటితో ముగియనున్న నామినేషన్ల స్వీకరణ గడువు**

**ఉపసంహరణ నాటికి బీపామ్ మిస్తేనే పార్టీ అభ్యర్థి**

**తొలి రోజు 41 నామినేషన్లు దాఖలు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ మందకోడిగా కొనసాగుతోంది. నామినేషన్ల స్వీకరణకు రేపటితో గడువు ముగియనుండగా, ఇంకా అనేక స్థానాల్లో పార్టీ అభ్యర్థులు ఖరారు కాకపోవడంతో ఆశావాహుల్లో అయోమయం నెలకొంది.పార్టీల మధ్య అంతర్గత చర్చలు కొనసాగుతుండటంతో అభ్యర్థుల ప్రకటన ఆలస్యమవుతోంది. ఉపసంహరణ చివరి నాటికి బీ-ఫామ్ మిస్తేనే అధికారిక పార్టీ అభ్యర్థిగా పరిగణిస్తామని నాయకులు స్పష్టం చేస్తున్నప్పటికీ, ఆశావాహుల్లో ఆందోళన తగ్గడం లేదు.నామినేషన్ల తొలి రోజున జిల్లావ్యాప్తంగా మొత్తం 41 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అయితే ప్రధాన పార్టీల నుంచి పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు కాకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఇదిలా ఉండగా, భువనగిరి మున్సిపాలిటీలో కాంగ్రెస్, ఆలేరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ తమ అభ్యర్థులను అధికారికంగా ప్రకటించాయి. మిగతా మున్సిపాలిటీల్లోనూ త్వరలోనే అభ్యర్థుల ప్రకటన ఉంటుందని ఆయా పార్టీ నేతలు చెబుతున్నారు.నామినేషన్ల గడువు ముగింపు సమీపిస్తున్న నేపథ్యంలో చివరి రోజు దాఖలులతో రాజకీయ వేడి మరింత పెరిగే అవకాశముంది.

### తేల్చుకోలేకపోతున్న పార్టీలు..

.ఒకే స్థానానికి పలువురు ఆశావాహులు పోటీ పడుతుండటం, అంతర్గత గ్రూప్ రాజకీయాలు, సామాజిక వర్గాల సమీకరణలు వంటి అంశాల కారణంగా పార్టీలు తుది నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీల్లో ఆశావాహుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో అధిష్టానాలపై ఒత్తిడి పెరుగుతోంది.

### బీ-ఫామ్‌దే తుది నిర్ణయం.

.పార్టీలు ప్రకటించే పేర్లకన్నా, ఉపసంహరణ నాటికి బీ-ఫామ్ అందుకున్న వ్యక్తినే అధికారిక పార్టీ అభ్యర్థిగా పరిగణిస్తామని నేతలు స్పష్టం చేస్తున్నారు. దీంతో పలువురు ఆశావాహులు ముందస్తుగా స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేసి, చివరి నిమిషం వరకు బీ-ఫామ్ కోసం ఎదురుచూసే వ్యూహాన్ని అనుసరిస్తున్నారు. బీ-ఫామ్ దక్కకపోతే ఉపసంహరణ చేసుకునే యోచనలో ఉన్నట్లు సమాచారం.

### తొలి రోజు నామినేషన్లు తక్కువే..

.నామినేషన్ల తొలి రోజున జిల్లావ్యాప్తంగా కేవలం 41 నామినేషన్లు మాత్రమే దాఖలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈ సంఖ్య తక్కువగా ఉండటం గమనార్హం. ముఖ్యంగా ప్రధాన పార్టీల నుంచి నామినేషన్లు ఆశించిన స్థాయిలో నమోదు కాకపోవడం అభ్యర్థుల ఖరారు ఇంకా పెండింగ్‌లోనే ఉందన్న సంకేతాలను ఇస్తోంది. ఇదిలా ఉంటే ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో 10, భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో ఐదు, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో 6, మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో మూడు, పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో రెండు ,యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో 15 మంది నామినేషన్ చొప్పున మొత్తం 41 మంది నామినేషన్లను దాఖలు చేశారు.

### పరిమిత ప్రాంతాల్లోనే అభ్యర్థుల ప్రకటన..

..ఇప్పటివరకుభువనగిరి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ,ఆలేరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీతమ అభ్యర్థులను అధికారికంగా ప్రకటించాయి.మిగిలిన మున్సిపాలిటీల్లో అభ్యర్థుల ప్రకటనపై స్పష్టత లేకపోవడంతో ఆశావాహులు పార్టీ కార్యాలయాలు, నాయకుల చుట్టూ తిరుగుతూ లాబీయింగ్‌లో బిజీగా ఉన్నారు.

### చివరి రోజు రద్దీ తప్పదా?.

..నామినేషన్ల గడువు ముగింపు సమీపిస్తున్న నేపథ్యంలో చివరి రోజు భారీగా నామినేషన్లు దాఖలయ్యే అవకాశముందని ఎన్నికల అధికారులు అంచనా వేస్తున్నారు. అదే సమయంలో, పార్టీలు చివరి నిమిషంలో అభ్యర్థులను ప్రకటించే అవకాశమూ ఉండటంతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కే సూచనలు కనిపిస్తున్నాయి.ఉపసంహరణల తర్వాతే స్పష్టనామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యాక, ఉపసంహరణల దశలో అసలు పోటీ చిత్రపటం స్పష్టమయ్యే అవకాశం ఉంది. అప్పటి వరకు అభ్యర్థులు, ఆశావాహులు, పార్టీ శ్రేణులు ఉత్కంఠతోఎదురుచూడక తప్పని పరిస్థితి నెలకొంది.